# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 06 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 309/ పేజీలు : 8 / వెల : రూ.5/-





ఆధారాలు బయటపెట్టినా ఎందుకు దర్యాప్తు చేయడం లేదు?




3rd ANNIVERSARY CELEBRATIONS

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, || ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి || శుక్రవారం 06 డిసెంబర్, 2024 || సంపుటి : 03 / సంచిక : 309/ పేజీలు : 8 / వెల : రూ.5/-




ఆధారాలు బయటపెట్టినా ఎందుకు దర్యాప్తు చేయడం లేదు?

# రాష్ట్రానికి గూగుల్

## కృత్రిమ మేధో సహకారం

‘ఈజ్ ఆఫ్ లివింగ్’ విధానాన్ని ప్రజలకు చేరువ చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాల్లో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం.. అంతర్జాతీయం గా వస్తున్న మార్పులకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలుగా గూగుల్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

- విద్య, వైద్య, పారిశ్రామిక రంగాల్లో ఏఐ సేవలు
- పౌర సేవలు మరింత సులభతరం: మంత్రి లోకేశ్
- ప్రభుత్వంతో గూగుల్ ప్రతినిధుల కీలక ఒప్పందం




**అమరావతి:** దైనందిన జీవితంలో ప్రజలకు అవసరమైన వివిధ ధ్రువీకరణ పత్రాలు, సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సెల్‌ఫోన్ ద్వారా ఆయా సేవలు అందుబాటులోకి తేవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ‘ఈజ్ ఆఫ్ లివింగ్’ విధానాన్ని ప్రజలకు చేరువ చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాల్లో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం.. అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలుగా గూగుల్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఒప్పందాన్ని కుదుర్చుకుంది. సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గూగుల్ క్లౌడ్ ఇండియా ఉపాధ్యక్షుడు, ఎండీ బిక్రమ్‌సింగ్ బేడి, ఏపీ రియల్‌టైం గవర్నెన్స్ శాఖ కార్యదర్శి సురేష్‌కుమార్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీనిద్వారా సంప్రదాయ పరిశ్రమలు, చిన్న వ్యాపార సంస్థలకు అవసరమైన ఏఐ ఆధారిత సేవల శిక్షణ కార్యక్రమాలను చేపడుతుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. “యువతకు ఏఐ ఆధారిత భవిష్యత్ అవకాశాలను కల్పించేందుకు గూగుల్‌తో ఒప్పందం దోహదం చేస్తుంది. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే సీఎం లక్ష్యం. స్టార్టప్‌లను ప్రోత్సహించడంతో పాటు వాటి ప్రయోజనాలను అందుబాటులోకి తేవాలన్నదే గూగుల్ ఒప్పందం ముఖ్య ఉద్దేశం.” అని పేర్కొన్నారు. పాలనలో ఏఐ వినియోగించడం ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందించాలన్న సీఎం ఆలోచనకు ఈ ఒప్పందం దోహదం చేస్తుందని గూగుల్ మ్యాప్స్ జీఎం లలితా రమణి పేర్కొన్నారు.

**ఒప్పందంలో కీలక అంశాలు....**

**1. విద్య, నైపుణ్యాభివృద్ధి :** విద్యార్థులు, డెవలపర్లకు ఏఐ ఆధారిత నైపుణ్యాల కోసం 10 వేలమందికి గూగుల్ నైపుణ్య శిక్షణ అందిస్తుంది. రోజువారి జీవితంలో ఏఐని భాగస్వామ్యం చేయడం, ఉత్పాదకత పెంచడం ఈ కోర్సులో అంతర్భాగం. సైబర్ సెక్యూరిటీ, డేటా ఎనలిటిక్స్ జనరేటివ్ ఏఐ వంటి రంగాల్లో గూగుల్ సహకారం అందిస్తుంది. ప్రభుత్వ ఏజెన్సీల కోసం నైపుణ్య కార్యక్రమాలను అందించేందుకు గూగుల్ క్లౌడ్ సహకరిస్తుంది. కంప్యూటర్ సైన్స్ విద్యకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా అధ్యాపకులకు సాంకేతిక మద్దతు ఇస్తుంది. నైపుణ శిక్షణలో భాగంగా గూగుల్ డెవలపర్ కమ్యూనిటీ ప్రోగ్రాంలు, ఆండ్రాయిడ్, యాప్ స్కిల్లింగ్ డెవలప్‌మెంట్ శిక్షణలకు గూగుల్ యాక్సెస్ లభిస్తుంది.

**2. స్టార్టప్ ఎకోసిస్టం...** మెంటార్‌షిప్, నెట్‌వర్కింగ్ అవకాశాలను కల్పించడం.. స్టార్టప్ యాక్సిలరేటర్ ప్రోగ్రాంల కోసం గూగుల్ యాక్సెస్ ఇస్తుంది. ఏపీ స్టార్టప్ ఎకోసిస్టమ్‌తో కలిసి పనిచేస్తుంది. అర్హత కలిగిన ఏఐ స్టార్టప్‌లు క్లౌడ్ క్రెడిట్‌లు, సాంకేతిక శిక్షణ ద్వారా వ్యాపార మద్దతు పొందే వెసులుబాటు ఉంటుంది.

**3. సుస్థిరత...** గాలి నాణ్యత, పట్టణ ప్రణాళిక, విపత్తు నిర్వహణకు సంబంధించిన సవాళ్లను పరిష్కరించడంలో గూగుల్ సహకారం అందిస్తుంది.

..2వ పేజీలో



## కేసీఆర్.. మీ పెద్దరికం
# నిలబెట్టుకోండి

**9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకైనా రావాలి**

- భారాస చేసిన తప్పులు.. అప్పులు సరిదిద్దుతున్నాం
- చిన్నపిల్లల్లా వ్యవహరిస్తున్న కేటీఆర్, హరీశ్‌రావు
- అన్నింటికీ అడ్డుపడితే చట్టం తనపని తాను చేసుకుపోతుంది
- ఇందిరమ్మ ఇళ్ల యాప్, నమూనా ఆవిష్కరణ
- కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


**హైదరాబాద్ :** కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రమే కాదు.. మొత్తం 119 మంది ఎమ్మెల్యేలూ కలిస్తేనే ప్రభుత్వం. సభలో ప్రతిపక్ష నాయకుడి కుర్చీ ఖాళీగా ఉండటం తెలంగాణకు మంచిది కాదు. తమిళనాడులో రాజకీయ వైరుధ్యాలున్నా.. ఆ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో పార్టీలకు అతీతంగా వారంతా ఏకమవుతారు. కేంద్రం నుంచి సాధించాల్సిన అంశాలపై రాష్ట్రంలో 17 మంది లోక్‌సభ, ఏడుగురు రాజ్యసభ సభ్యులకు సూచనలిచ్చేందుకు కేసీఆర్ కలిసి రావాలి” -సీఎం రేవంత్‌రెడ్డి

“రాష్ట్ర సచివాలయంలో ఈ నెల 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఉత్సవానికైనా కేసీఆర్ ప్రతిపక్ష నేతగా హాజరై తన పెద్దరికాన్ని నిలబెట్టుకోవాలి. ప్రభుత్వానికి తగిన సలహాలివ్వాలి. పదేళ్ల కాలంలో భారాస ప్రభుత్వం చేసిన తప్పులు.. అప్పులు సరిదిద్ది

..2వ పేజీలో

## సమస్య ఎక్కడుంటే.. అక్కడికి...
# నేనే వస్తా..

- ధాన్యం కొనుగోలులో ఇబ్బందులపై చంద్రబాబు
- తేడా వస్తే అధికారులు, ఉద్యోగుల్ని సహించం
- అన్నదాతను అవస్థలు పెట్టే మిల్లర్లపై కఠిన చర్యలు
- కలెక్టర్లకు ఆదేశాలిచ్చిన ముఖ్యమంత్రి



ధాన్యం కొనుగోలులో రైతుల్ని ఇబ్బంది పెడుతున్నారని తెలిస్తే.. తానే స్వయంగా అక్కడికి వెళ్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**అమరావతి:** ధాన్యం కొనుగోలులో రైతుల్ని ఇబ్బంది పెడుతున్నారని తెలిస్తే.. తానే స్వయంగా అక్కడికి వెళ్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ‘ధాన్యం సేకరణ ప్రక్రియను సులభతరం చేసే విధానాలు తెచ్చాం. నిధులు అందుబాటులో ఉంచాం. అయినా అధికారులు, ఉద్యోగుల వైఫల్యం కారణంగా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే ఎందుకు సహించాలి?’ అని ఆయన మండిపడ్డారు. తేమ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వపరంగా ఏం చేయాలో ఆలోచించాలన్నారు. బియ్యం రీసైక్లింగ్, స్మగ్లింగ్ అనేది మాఫియాలా తయారైందని, దీనిపై యంత్రాంగం ప్రణాళికతో పనిచేయాలని.. విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో గురువారం ఆయన సమీక్షించారు. ‘ధాన్యం కొనుగోలులో ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకూడదు. సమస్యలు రాకుండా సేకరణ పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులదే. అధికారులు, ఉద్యోగులు, రైస్‌మిల్లర్ల నుంచి సహాయ నిరాకరణ కారణంగా రైతులు ఇబ్బంది పడితే కఠిన చర్యలు తీసుకుంటాం’ అని హెచ్చరించారు. జిల్లాల వారీ ధాన్యం కొనుగోలు వివరాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని సీఎం ఆదేశించారు. ఐవీఆర్ఎస్ విధానం ద్వారా రైతుల నుంచి సమాచారం తీసుకుంటున్నామన్నారు. ‘గత ప్రభుత్వంలో కొన్ని మిల్లులకు మాత్రమే పంపాల్సి వచ్చేది. సొమ్ము నెలల తరబడి ఇచ్చేవారు కాదు. ఇప్పుడు రైతులు తమ ధాన్యాన్ని ఏ మిల్లుకైనా పంపవచ్చు. 24 నుంచి 48 గంటల్లోనే సొమ్ము జమ చేస్తున్నాం. రైతులు వాట్సప్ ద్వారా పంట అమ్ముకునే సౌకర్యం కల్పించాం. రైతులు, మిల్లర్లు, అధికారులతో కమిటీలు ఏర్పాటు చేశాం’ అని చెప్పారు. తేమ సమస్యకు డ్రయ్యర్లతో ఆరబెట్టడం ద్వారా పరిష్కారం చూపొచ్చన్నారు. ఏ రైస్ మిల్లరయినా రైతులకు సహకరించకుండా ఇబ్బంది పెడితే.. కఠిన చర్యలకు వెనకాడొద్దని చంద్రబాబు అధికారుల్ని ఆదేశించారు. రైతులు తమ చుట్టూ తిరగాలనే సంస్కృతి మిల్లర్లలో కనిపించకూడదని స్పష్టం చేశారు. ‘ధాన్యం సంచుల కోసం ఇబ్బంది పడకుండా.. లోడింగ్, అన్‌లోడింగ్‌కు ఎక్కువ సమయం పట్టకుండా చూడాలి. వాహనాలకు జీపీఎస్ విధానం అమలు చేయాలి. వాట్సప్ ద్వారా కొనుగోలు చేస్తున్నామని చెప్పాం. దాని ఫలితాలు ఎలా ఉన్నాయో చూడాలి’ అని అధికారులకు సూచించారు.

..2వ పేజీలో



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్, చిత్రంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, అధికారులు

## బియ్యం అక్రమ రవాణాపై
# సీఐడీ విచారణ

- ఇప్పటికే 1,066 కేసుల నమోదు
- బాధ్యులపై పీడీ యాక్టు ప్రయోగం
- మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ తరలింపునకు సంబంధించి కాకినాడ కేంద్రంగా జరిగిన ఘటనలు, ఇతర ప్రాంతాల్లో నమోదైన కేసులపై సీబీసీఐడీతో విచారణ చేయిస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

**విశాఖపట్నం :** రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ తరలింపునకు సంబంధించి కాకినాడ కేంద్రంగా జరిగిన ఘటనలు, ఇతర ప్రాంతాల్లో నమోదైన కేసులపై సీబీసీఐడీతో విచారణ చేయిస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలను తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారని, ఈ మొత్తం వ్యవహారాలపై ఇప్పటికే సీఎం ఆరా తీశారన్నారు. గురువారం ఉదయం విశాఖలో ఉత్తరాంధ్ర జిల్లాల జాయింట్ కలెక్టర్లు, డీసీఎస్ఓలు, పౌర సరఫరాల సంస్థ మేనేజర్లు, తూనికలు, కొలతల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన పాల్గొన్నారు. సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడారు. బియ్యం అక్రమ రవాణాను అడ్డుకు నేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతుందన్నారు. ఇప్పటికే 1,0 66 కేసులు నమోదవగా, 729 మందిని అరెస్టు చేసి, 102 వావాహ లను స్వాధీనం చేసుకున్నామన్నారు. రాష్ట్రం నుంచి 62,000 టన్నుల బియ్యం అక్రమంగా రవాణా జరిగిం దని, వాటి విలువ సుమారు రూ.240 కోట్లు అని మంత్రి పేర్కొన్నా రు. విశాఖ, కృష్ణపట్నం పోర్టుల కంటే కాకినాడ పోర్టు నుంచే ఎక్కువ మొత్తంలో బియ్యం తరలిపోయాయని, ఇందులో కొందరు అధికారుల పాత్ర కూడా ఉందన్నారు. స్టెల్లా షిప్‌లో అన్ని విభాగాలను కలెక్టర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేస్తున్నారన్నా రు. బియ్యం అక్రమంగా తరలించే వారిపై పీడీ చట్టం కింద కేసులు నమోదు చేస్తామని, ఆ మేరకు చట్టాన్ని సవరిస్తామని చెప్పారు. గత జూన్‌లో కాకినాడలో 28 గోదాములపై దాడులు చేయగా, 51 లక్షల టన్నుల రేషన్ బియ్యం పట్టుబడ్డాయని, అప్పటి నుంచీ ప్రత్యేక దృష్టి సారించడంతో కాకినాడ పోర్టు కేంద్రంగా జరుగుతున్న అక్రమ బియ్యం తరలింపు వ్యవహారంలో స్పష్టత వచ్చిందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఆ పోర్టు స్మగ్లింగ్ డెన్‌గా మారిపోయిందని మంత్రి మనోహర్ ఆరోపించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ వీరపాండియన్, సంస్థ ఎండీ మంజిర్ జిలానీ, విశాఖ దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జేసీ మయూర్ అశోక్ పాల్గొన్నారు.

# కేసీఆర్.. మీ పెద్దరికం నిలబెట్టుకోండి

(మొదటిపేజి తరువాయి) పాలనను గాడిలో పెడుతుంటే కేటీఆర్, హరీశ్‌రావులు చిన్నపిల్లల్లా వ్యవహరిస్తూ అడ్డుపడుతున్నారు. కేసీఆర్ వారిని ప్రభుత్వంపైకి ఉసిగొల్పుతున్నారు".. అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాగే వ్యవహరిస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని హెచ్చరించారు. సచివాలయంలో గురువారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇతర మంత్రులు, ప్రతినిధులతో కలసి సీఎం ఇందిరమ్మ ఇళ్ల పథకం మొబైల్ యాప్‌ను, నమూనా ఇళ్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు.

**ఫలానా నమూనా అన్న నిబంధన లేదు ..** "దేశంలో భారీగా ఇళ్లు కేటాయిస్తున్న రాష్ట్రం తెలంగాణ. లోటుపాట్లకు తావు లేకుండా గ్రీన్‌ఛానల్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 5 లక్షల చొప్పున జమ చేస్తాం. ఈ పథకానికి కేంద్ర నిధులు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నాం. తప్పులు జరగకుండా.. దరఖాస్తుల పరిశీలనకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కూడా వినియోగిస్తున్నాం. గతంలో ఇందిరమ్మ ఇళ్లకు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నాం. మొదటి ఏడాది సొంత స్థలం ఉన్నవారికి ఇళ్లు ఇస్తాం. దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య సిబ్బంది, దళితులు, గిరిజనులు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లకు ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యమిస్తాం. ఐటీడీఏల పరిధిలోని ఆదివాసీల కోసం ప్రత్యేక ప్యాకేజీ కింద ఇళ్లు కేటాయిస్తాం. పదేళ్ల కాలంలో కేసీఆర్‌కు చెంచులు గుర్తుకురాలేదు. నేను ఇంద్రవెల్లికి వెళ్లినప్పుడు వారి నుంచి పెద్ద ఎత్తున విజ్ఞప్తులు వస్తే.. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేశాను. ఇళ్ల నిర్మాణంలో ఫలానా నమూనానే పాటించాలన్న నిబంధన ఏదీ లేదు. ప్రతి అంగుళాన్ని వినియోగించుకునేలా మండల కేంద్రాల్లో నమూనా ఇళ్లు నిర్మిస్తాం. లబ్ధిదారులు వారి స్తోమతకు తగ్గట్లు అదనపు గదులు కూడా నిర్మించుకోవచ్చు.

**కేసీఆర్ 65 వేల ఇళ్లు కూడా పూర్తిచేయలేదు....** కాంగ్రెస్ ప్రభుత్వం 2004– 2014 మధ్య 25.04 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించింది. వాటిని పిట్ట గూళ్లని.. కొడుకు, కోడలు, అల్లుడు, బిడ్డ వస్తే ఎక్కడ ఉంటారంటూ విమర్శలు గుప్పించిన కేసీఆర్.. తన పదేళ్ల పాలనలో కేవలం 1.50 లక్షల డబుల్ బెడ్‌రూం ఇళ్లు ప్రారంభించి, వాటిలో 65 వేలు మాత్రమే పూర్తి చేశారు. కానీ, తొమ్మిది నెలల్లో ఆయన కోసం ప్రగతి భవన్‌ను, వాస్తు కోసం సచివాలయాన్ని నిర్మించుకున్నారు. గజ్వేల్, జన్వాడల్లో వందల ఎకరాల్లో ఫాంహౌస్‌లు కట్టుకున్నారు. 33 జిల్లాల్లో భారాస పార్టీ భవనాలకు, కోకాపేటలో ప్రధాన కార్యాలయానికి ఎకరాల కొద్దీ భూమి కేటాయించుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వం వదిలేసిన 35 వేల ఇళ్లను పూర్తి చేసేందుకు రూ.195 కోట్లు కేటాయించాం. మూసీ నదిలో మీరు వదిలేసిన వారికి మేం ఇళ్లు ఇస్తున్నాం. మేం అధికారంలోకి వచ్చాక ఆరు నెలలు లోక్‌సభ ఎన్నికల కోడ్‌తోనే సరిపోయింది. తర్వాత అయిదు నెలల్లో మాత్రమే పాలనపై పూర్తి స్థాయిలో దృష్టిపెట్టగలిగాం. ఈ అయిదు నెలల్లో రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలిచ్చాం. ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్‌ను ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. చిత్రంలో పొన్నం ప్రభాకర్, మహేశ్‌కుమార్‌గౌడ్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు

**వడ్డీ చెల్లించేందుకు మళ్లీ అప్పులు..** కేసీఆర్ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారు. అప్పులకు మిత్తి కట్టేందుకు తిరిగి



అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొంది. సీఎం, కేంద్ర మంత్రి, ఉద్యమకారుడిగా అనుభవం ఉందని చెప్పుకొనే కేసీఆర్ రాష్ట్రాభివృద్ధికి సూచనలివ్వాలి. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు, వైఎస్ అధికారంలో ఉన్నప్పుడు పరస్పరం సలహాలు, సూచనలు ఇచ్చుకునేవారు. నాటి మంచి సంప్రదాయాన్ని కొనసాగిద్దాం. వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు ఆయనను ఎమ్మెల్యేగా హరీశ్‌రావు కలిశారు. నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మంత్రులను కలిసి కొడంగల్ నియోజకవర్గానికి రూ.వందల కోట్ల నిధులు తీసుకెళ్లా. కానీ, పదేళ్లలో కేసీఆర్ ప్రతిపక్ష నాయకులు కలవడానికి అనుమతి ఇవ్వలేదు. ఆయనా సచివాలయానికి రాలేదు. పాలక, ప్రతిపక్షాలను.. భారత్– పాక్ సైనికుల్లా శత్రుపక్షాలు అన్నట్లు కేసీఆర్ వ్యవహరించారు. ఇప్పటికైనా ఆయనలో మానసిక పరివర్తన రావాలి. "మేం అభివృద్ధి, సంక్షేమాలను సమతూకంతో చేపడుతుంటే.. కేటీఆర్, హరీశ్‌రావు అడ్డుతగులుతున్నారు. హోం వర్క్ చేయని పిల్లవాడు.. హోం వర్క్ చేసిన వాడి నోట్సు చింపినట్లు, పక్క వాడి చేతిలో ఆటబొమ్మలు విరగ్గొట్టే చిన్న పిల్లల్లా ఆ ఇద్దరూ ప్రవర్తిస్తున్నారు. పురాణాల్లో మారీచ సుబాహువులు, రాహు కేతువుల మాదిరి వారు అడ్డుపడుతున్నారు. పెద్దవారైన కేసీఆర్ వారిని నియంత్రించాలి. తప్పులు చేస్తున్న వారికి ఆయన బుద్ధి చెప్పాలి"

**విపక్షాల నేతలనూ ఆహ్వానిస్తున్నాం...** సచివాలయంలో 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నాం. ప్రతిపక్ష నేత కేసీఆర్, భాజపా తరఫున కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లతో పాటు ఎంఐఎం, సీపీఐ తదితర పార్టీల నేతలను ఆహ్వానిస్తున్నాం. కేసీఆర్‌ను, కేంద్ర మంత్రులను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా కలిసి ఆహ్వానిస్తారు. ఈ ఉత్సవానికి ప్రతిపక్ష నేత వచ్చి పెద్దరికం నిలుపుకోవాలి. 7, 8, 9 తేదీల్లో సంబురాలు నిర్వహిస్తున్నాం. ప్రజలంతా పాల్గొనాలి" అని సీఎం విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, షబ్బీర్ అలీ, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్, సీఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

**ఇందిరమ్మ ఇళ్ల పంపిణీని సువర్ణాక్షరాలతో లిఖించాలి**

**ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క**

ఇందిరమ్మ ఇళ్లు ప్రజల గుండెచప్పుడు. కాంగ్రెస్ ఏడాది పాలన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని పెద్ద పండగలా చేపడుతున్నాం. గత ప్రభుత్వం పదేళ్లుగా ప్రజల అవసరాలు తీర్చకుండా.. వనరులను దోచుకుంది. రూ.7 లక్షల కోట్ల అప్పుల భారం మిగిల్చింది. మేం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం రూ.22,500 కోట్లు ఖర్చు చేస్తున్నాం. 200 యూనిట్లలోపు కరెంటుకు జీరో బిల్లులు అందిస్తున్నాం. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నాం. భారాస హయాంలో గురుకుల పాఠశాలలను ఆ పార్టీ నేతల భవనాల్లో ఏర్పాటు చేశారు. ఒకే గదిలో ఎందరో విద్యార్థులను ఉంచారు. మేం రూ.5 వేల కోట్లతో గురుకులాల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాం. రూ.5 వేల కోట్లతో ఇంటర్నేషనల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నాం. డైట్ ఛార్జీలను 40 శాతం పెంచాం. వీటితో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంటే కొందరు కావాలని బురద చల్లుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని సువర్ణాక్షరాలతో లిఖించాలి. ప్రజలు సంబరాలు చేసుకోవాలి.

**నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపికలు**

**రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ఎన్నికలకు ముందు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా ఇందిరమ్మ ఇళ్లను ప్రజలు చూపించారు. మళ్లీ అలాంటి ఇళ్లు కావాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యం వస్తేనే అలాంటి ఇళ్లు వస్తాయని మమ్మల్ని గెలిపించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు ఇప్పటికీ గ్రామాల్లో దర్శనమిస్తాయి. భారాస ప్రభుత్వం పదేళ్లలో నామమాత్రంగా ఇళ్లను పంపిణీ చేసింది. వాటిని కూడా ఆ పార్టీవారికే అందించింది. మేం ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్లు నిర్మిస్తాం. అత్యంత నిరుపేదలను గుర్తించి మొదటి విడతలో లబ్ధిదారులుగా ఎంపిక చేస్తాం. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా నిష్పక్షపాతంగా ఎంపికలుంటాయి. నాలుగు విడతల్లో రూ.5 లక్షలు అందిస్తాం. ఇళ్ల కోసం ఏ వ్యక్తికి, అధికారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదు. గ్రామాలు, వార్డులు, డివిజన్లలో నిష్పక్షపాతంగా విచారణ జరిపి.. పేదలకు ఇళ్లను అందిస్తాం.

# రాష్ట్రానికి గూగుల్

(మొదటిపేజి తరువాయి)

**4. వైద్య సేవల రంగం...** ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచడం, రోగ నిర్ధారణ ఫలితాలను వేగవంతం చేయడంలో సహకారం. హెల్త్ ఏఐ ఇమేజింగ్ మోడల్‌లకు యాక్సెస్ అందించడం, ఎల్‌ఎల్‌ఎంల ద్వారా ఉత్పాదకరంగంలో ఏఐ అప్లికేషన్‌ల వినియోగానికి అవకాశాల పరిశీలన. ఏఐ డెవలపర్ ఫౌండేషన్స్ ద్వారా పరిశోధన కార్యక్రమాలకు మద్దతు. **5. ఏఐ పైలట్లు...** వ్యవసాయం, ట్రాఫిక్ నిర్వహణ, వెబ్‌సైట్ ఆధునికీకరణ, పౌరుల ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాల్లో క్లౌడ్ టెక్నాలజీ రంగాల్లో పైలట్ ప్రాజెక్టులకు సహకారం.

# సమస్య ఎక్కడుంటే.. అక్కడికి నేనే వస్తా

(మొదటిపేజి తరువాయి)

**10.59 లక్షల టన్నులు కొన్నాం..** 'ఖరీఫ్‌లో ఈ ఏడాది 37 లక్షల టన్నుల ధాన్యం సేకరించాలని నిర్ణయించాం. ఇప్పటి వరకు 1.51 లక్షల మంది రైతుల నుంచి 10.59 లక్షల టన్నులు కొనుగోలు చేశాం. 1.48 లక్షల మంది రైతులకు రూ.2,331 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం. ఇందులో 24 గంటల్లోనే రూ.2,202 కోట్లు, 48 గంటల్లో రూ.128 కోట్లు అందించాం. 14 జిల్లాల్లో ధాన్యం సేకరణ జరుగుతోంది. తూర్పుగోదావరి జిల్లాలో 1.84 లక్షలు, పశ్చిమగోదావరి జిల్లాలో 1.81 లక్షలు, ఏలూరు జిల్లాలో 1.69 లక్షలు, అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 1.44 లక్షలు, కృష్ణా జిల్లాలో 1.40 లక్షల టన్నుల చొప్పున కొనుగోలు చేశాం. వైకాపా హయాంలో గతేడాది ఈ సమయానికి కేవలం 5.22 లక్షల టన్నులే కొనుగోలు చేయగా.. ఈ ఏడాది రెట్టింపు స్థాయిలో సేకరించాం' అని సీఎం వివరించారు.

## గుర్రాలతో గిరిజనుల నిరసన..
# ఎందుకో తెలుసా..?!

**వాళ్లంతా అమాయక ఆదివాసీలు.. కొండ శిఖర గ్రామంలో నివాసం.. పదిహేను కుటుంబాలు ఎనభై వరకు జనాభా.. కాళ్లు అడిగేలా అధికారుల చుట్టూ తిరిగారు.. కనిపించిన వారందరికీ వినతి పత్రాలు సమర్పించారు.. పట్టించుకునే నాథుడే లేకపోవడంతో ఇక గళం విప్పారు.. ఏకంగా గుర్రాలపైనే ర్యాలీ చేశారు...**



అనకాపల్లి జిల్లా రావికమతం రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ కొండ శిఖర గ్రామం నేరడి బంద ఆదివాసీ గిరిజన గ్రామం.. 15 కుటుంబాలు 80 మంది జనాభా జీవనం వారికి కనీస సౌకర్యాలు ఆమడ దూరం.. గ్రామానికిరోడ్డు సౌకర్యం లేదు ... PVTG కొందు గిరిజనులకు ధ్రువపత్రాలు లేవు.. ఏదైనా కష్టం వస్తే డోలీమూతలే వారికి దిక్కు.. కాలినడక, బడికి వెళ్లాలంటే గుర్రాల పైన వాళ్ళ సవారి. దీంతో ఇక చేసేదిలేక ఆందోళన బాట పట్టారు. గుర్రాలతో ర్యాలీ నిర్వహించారు.

# తిరుమలలో అన్యమత గుర్తుల వస్తువులు విక్రయం..రంగంలోకి టీటీడీ

**తిరుమల అన్యమత ప్రచారం ఎప్పుడూ చర్చగానే నడుస్తుంది. తరచూ ఈ అంశం వివాదాస్పదంగా మారుతుంది. టీటీడీ కఠిన చర్యలు తీసుకుంటున్న నిఘా వైఫల్యం కొనసాగుతూనే ఉంది. అయితే ఈ రోజు తిరుమలలో అన్యమతం గుర్తు, పేరు ఉన్న స్టీల్ కడియం అమ్మకం కలకలం రేపింది.**

హిందువుల పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల.. అయితే అన్యమత ప్రచారం ఎప్పుడూ చర్చగానే నడుస్తుంది. తరచూ ఈ అంశం వివాదాస్పదంగా మారుతుంది. టీటీడీ కఠిన చర్యలు తీసుకుంటున్న నిఘా వైఫల్యం కొనసాగుతూనే ఉంది. టీటీడీలో పనిచేసే అన్యమత ఉద్యోగులను తప్పించాలని ఇప్పటికే పాలకమండలి చర్యలు తీసుకుంటోంది. భక్తుల మనోభావాలను కాపాడే ప్రయత్నం చేస్తోంది. అయితే ఈ రోజు తిరుమలలో అన్యమతం గుర్తు, పేరు ఉన్న స్టీల్ కడియం అమ్మకం కలకలం రేపింది. సీఆర్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న %హచీజ% షెడ్డులోని 3వ నంబర్ షాపులో కొనుగోలు చేసిన స్టీల్ కడియంపై అన్యమతానికి చెందిన గుర్తును భక్తుడు గుర్తించడంతో టీటీడీ అలెర్ట్ అయ్యింది.



హైదరాబాద్‌కు చెందిన శ్రీధర్ అనే భక్తుడు కుటుంబ సభ్యులతో కలిసి ఈరోజు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి షాపింగ్ చేశాడు. %హచీజ% షెడ్ లోని 3వ నంబర్ షాపులో స్టీల్ కడియాన్ని శ్రీధర్ కొనుగోలు చేశాడు. వసతి పొందిన గదికి వెళ్లి స్టీల్ కడియంను గమనించాడు శ్రీధర్.. స్టీల్ కడియంపై అన్యమతం గుర్తు, పేరు ఉండటంతో అవాక్కైన భక్తుడు విషయాన్ని టీటీడీ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్ళాడు. ఛైర్మన్ ఆదేశంతో స్పందించిన విజిలెన్స్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది భక్తుడిని వెంట తీసుకెళ్లి షాపులో తనిఖీలు నిర్వహించారు. షాపును క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన ఎస్టేట్ ఆఫీసర్ తాత్కాలికంగా మూసివేసి విచారణ చేపట్టారు. ఇలా మరోసారి అన్యమతానికి సంబంధించిన వస్తువుల అమ్మకం తిరుమలలో బయటపడటం చర్చగా మారింది.

## ఆధారాలు బయటపెట్టినా ఎందుకు
# దర్యాప్తు చేయడం లేదు?

**సౌర విద్యుత్తు కొనుగోలు ఒప్పందంపై నిజాలు నిగ్గుతేల్చాలి**

**రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల**

**కేసు దర్యాప్తు చేయాలని అనిశాకు ఫిర్యాదు**

**రాజకీయ నాయకుల పంజరంలో ఏసీబీ చిక్కుకుందంటూ**

**విజయవాడలోని ఏసీబీ కార్యాలయం వద్ద పంజరాన్ని**

**ప్రదర్శిస్తున్నఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి. చిత్రంలో మాజీ**

**ఎమ్మెల్యే మస్తాన్ వలీ, నేతలు**

**వైకాపా ప్రభుత్వంలో సెకీతో జరిగిన సౌర విద్యుత్తు కొనుగోలు ఒప్పందంపై సమగ్ర విచారణ జరిపించి నిజానిజాలు నిగ్గు తేల్చాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.**

**అమరావతి :** వైకాపా ప్రభుత్వంలో సెకీతో జరిగిన సౌర విద్యుత్తు కొనుగోలు ఒప్పందంపై సమగ్ర విచారణ జరిపించి నిజానిజాలు నిగ్గు తేల్చాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు




షర్మిల కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో అప్పటి సీఎం జగన్‌కు రూ.1,750 కోట్ల ముడుపులు ఇచ్చారని అమెరికా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) ఆధారాలు కూడా బయట పెట్టిందని ఆమె అన్నారు. ఇంత భారీగా అవినీతి జరిగితే రాష్ట్రంలోని దర్యాప్తు సంస్థలు నిద్రపోతున్నాయా అని షర్మిల మండిపడ్డారు. విద్యుత్తు కొనుగోలు ఒప్పందంపై కేసు నమోదు చేసి విచారణ జరపాలని విజయవాడలోని అవినీతి నిరోధక శాఖ (అనిశా) కార్యాలయానికి గురువారం ఆమె వెళ్లి అధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం అనిశాను బంధించినట్లున్న పంజరాన్ని పట్టుకుని అనిశా కార్యాలయం నుంచి షర్మిల బయటకొచ్చి విలేకరులతో మాట్లాడారు. 'సౌర విద్యుత్తు రేట్లు తగ్గుతుంటే 25 ఏళ్లకు వైకాపా ప్రభుత్వం సెకీతో ఎలా ఒప్పందం చేసుకుంది? ఒకప్పుడు సోలార్ విద్యుత్తు యూనిట్ ధర రూ.10 ఉండేది. ఇప్పుడు రూ.1.99కి తగ్గింది. రాబోయే రోజుల్లో 50 పైసలకు తగ్గినా తగ్గొచ్చు. జగన్ ప్రభుత్వం యూనిట్ విద్యుత్తును రూ.2.49కి కొని రాష్ట్ర ప్రజల నెత్తిన రూ.లక్ష కోట్ల భారం ఎందుకు మోపింది? ఇందుకు గల కారణాలేమిటో బయటపెట్టాలి. 2021లో ప్రతిపక్షంలో ఉన్న తెదేపా విద్యుత్తు కొనుగోలు ఒప్పందంపై హైకోర్టులో పిటిషన్ కూడా వేసింది. ఇదో పెద్ద కుంభకోణమని పయ్యావుల కేశవ్ అప్పట్లో ఆరోపించారు. కోర్టులో కేసు వేసిన కేశవ్ ప్రస్తుతం మంత్రిగా ఉన్నారు. అధికారం చేతుల్లో పెట్టుకుని ఏం చేస్తున్నారు? అదానీ పేరు కూడా ఎందుకు ఎత్తడం లేదు? అదానీ..మోదీ మనిషి కనుకే ఆయనపై చర్యలు తీసుకోవడం లేదా? అదానీని కాపాడుతున్నారా అని ప్రభుత్వాన్ని షర్మిల ప్రశ్నించారు. 'స్వయం ప్రతిపత్తిగల అనిశాను తెదేపా పంజరంలో బందీని చేసింది. అనిశాను పంజరంలో నుంచి వెంటనే విడుదల చేసి విద్యుత్తు కొనుగోలు ఒప్పందంపై విచారణ జరిపించాలి. లంచాల వ్యవహారాన్ని అనిశా బయటపెట్టాలి' అని షర్మిల అన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలి, కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.శివాజీ, విజయవాడ నగర అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో కొత్త రేషన్ కార్డ్ కావాలా.?

**దరఖాస్తుల స్వీకరణ మొదలు..**

గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయకపోవడం.. మంజూరు చేసిన కార్డులకు కోతలు విధించడం.. నిబంధనలు సడలించకుండా కఠినంగా వ్యవహరించటంతో.. గత నాలుగేళ్లుగా అందరికీ కొత్త రేషన్ కార్డుల జారీకి అవకాశం లేకుండా పోయింది. ప్రతి ఆరు నెలలకు కొత్త రేషన్ కార్డులను గత ప్రభుత్వం మంజూరు చేస్తామని హామీ ఇచ్చినా కూడా.. ఏదో ఒక సాకు చెప్పి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకుండా క్యాన్సిల్ చేసింది. ఈ నేపథ్యంలో అటువంటి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డు మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కొత్త పథకాలకు లేదా గుర్తింపు కోసమో రేషన్ కార్డుల జారీలో వివక్ష చూపమని కూటమి ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయడమే లక్ష్యంగా పేదలందరినీ ఆదుకొని వారికి అండగా నిలిచేందుకే కూటమి ప్రభుత్వం ఉందని.. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు జారీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

# మందు బాబు వీరంగం..

**సీసీటీవీలో రికార్డైన దృశ్యాలు..**

**మందుబాబులు రెచ్చిపోతున్నారు. మద్యం తాగి రోడ్లకు మీదికి వచ్చి ఇతరులకు ఇబ్బంది పెడుతున్నారు. తాజాగా హైదరాబాద్‌లో ఓ కారు బీభత్సం సృష్టించింది. హబీబ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లేపల్లి దగ్గర గుర్తుతెలియని వ్యక్తి బీభత్సం సృష్టించాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది..**

హైదరాబాద్‌లో మందు బాబులు రెచ్చిపోతున్నారు.. ఫుల్లుగా మద్యం తాగి జనాల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ర్యాష్ డ్రైవింగ్‌తో



బెంబేలెత్తిస్తున్నారు. లంగర్ హౌస్ ఘటన మరవక ముందే హబీబ్‌నగర్‌లో మరో ర్యాష్ డ్రైవింగ్ ఘటన నమోదైంది. హబీబ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లేపల్లి దగ్గర గుర్తుతెలియని వ్యక్తి హోండా సిటీ కారులో రాష్ డ్రైవింగ్ చేస్తూ బీభత్సం సృష్టించాడు. రోడ్డు పక్కన ఆగి ఉన్న వాహనాలను గుద్దుకుంటూ వెళ్లిపోయాడు. మల్లేపల్లి అన్వర్ ఉలూమ్ కళాశాల వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. టయోటా వాహనదారుడు ర్యాష్ డ్రైవింగ్? చేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేశాడు. ఈ ప్రమాదంలో ముగ్గురికి స్వల్ప గాయాలు కాగా నాలుగైదు వాహనాలు ధ్వంసమయ్యాయి. అక్కడున్న ప్రజలు చూస్తుండగానే కారు రివర్స్ తీసుకుని అక్కడి నుంచి ఉడాయించాడు. ?ప్రస్తుతం ఈ ఘటన సీసీటీవీ కెమెరాలో రికార్డు కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

సూర్య
శుక్రవారం 06 డిసెంబర్, 2024

### కే టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల...

# విద్యార్థుల ప్రతిభ



**రాయదుర్గం డిసెంబర్ 05 సూర్య న్యూస్** కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్సిసి క్యాడేట్లు గోపాల్, యోగేశ్వరి ఉత్తర కాశీ యందు15 రోజుల పాటు జరిగిన అడ్వాన్స్ ట్రెక్కింగ్ శిబిరంలో అత్యుత్తమ ప్రతిభ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రఘురాం మూర్తి తెలిపారు.ఇటీవల జరిగిన పరుగు అబ్స్టాకిల్ రన్నింగ్ పోటీల్లో పాల్గొని గోపాల్ మొదటి బహుమతిని, యోగేశ్వరి ద్వితీయ ,తృతీయ బహుమతులను సాధించారన్నారు ఈ సందర్భంగా కళాశాల బృందం అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపినట్లు వెల్లడించారు.దేశవ్యాప్తంగా 17ఎన్సిసి డైరెక్టరేట్స్ పాల్గొన్న ఈ శిబిరంలో మన ఎన్సిసి క్యాడెట్లు మంచి ప్రతిభ కనబరిచి రావడం ఎంతో సంతోషదాయకమని కళాశాలలో ఎన్సిసి ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే ఇంత మంచి పేరు రావడం అభినందనీయమని అన్నారు.

### సమాజంలో జర్నలిస్ట్ సమూహం

# చాలా కీలకం

**కాకినాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం :ఎమ్మెల్సీ పద్మశ్రీ**

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 05సూర్య న్యూస్** దేశంలో ఉన్న అతిపెద్ద సమూహం జర్నలిస్టులేదని ఎమ్మెల్సీ కరి పద్మశ్రీ పేర్కొన్నారు. అతిపెద్ద సమూహంగా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నో సమస్యలను ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి వెల్లి వాటిని పరిష్కరించడంలో ఎనలేని పాత్ర పట్ల ఆమె జర్నలిస్టులను అభినందించారు. గురువారం కాకినాడ రూరల్ గంగనాపల్లి గ్రామ పరిధిలోని బైపాస్ రోడ్డు పక్కన మామిడి తోటలో కాకినాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జర్నలిస్టు మిత్రులు అధిక సంఖ్యలో హాజరై ప్రెస్ క్లబ్ పై వారుకున్న అభిమానం చాటుకున్నారు. ముందుగా ప్రెస్ క్లబ్ విశిష్టత అభివృద్ధి చేసిన కార్యక్రమాలను అధ్యక్ష కార్యదర్శులు పి.అచ్యుత రామారావు, జి.శోభన్ బాబు, కోశాధికారి కోనేటి శ్రీనివాసరావులు వివరించారు. సభ కార్యక్రమం ముందు ఆటపాటలు నిర్వహించి వారిలో ఉన్న ప్రతిభను బహిర్గతం పరిచారు. కొందరు జర్నలిస్టులు డాన్స్ తమ ప్రతిభ, పాటవాలను చేసి చూపించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ జర్నలిస్టు నిరంతరం పనిఒత్తిడుల్లో ఉంటూ మానసిక ఒత్తిడి గురవుతున్నారని ఇటువంటి కార్యక్రమాలు చేయడం వల్ల వారిలో ఉత్సాహం పెరుగుతుందన్నారు. జర్నలిస్టు తాము మిత్రులుగానే చూస్తామని వారి సంక్షేమం, అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడి వారి సమస్యలను తన వంతు పరిశీలించేందుకు ఎనలేని ప్రయత్నం చేస్తానన్నారు. రాష్ట్రస్థాయిలో కేంద్ర, స్థాయిలో జర్నలిస్టు సమస్యలపై తమ సాటి ప్రజాప్రతినిధులకు వివరిస్తానన్నారు. ఇటువంటి సమ్మేళనంలు నిర్వహించడం ద్వారా వారిలో మానసిక ఉల్లాసం పెరిగి మరింత రెట్టింపుతో పనిచేస్తారని పద్మశ్రీ నారాయణ రావు చెప్పారు. తాము పరిష్కరించదగ్గ సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని ఆమె చెప్పారు. కాకినాడ రూరల్ గంగనాపల్లి సర్పంచ్ కుమారుడు వైసీపీ నేత గీసాల శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టులు పని ఒత్తిడిలో ఉండడంవల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వారికోసం గంగనాపల్లి గ్రామంలో ఒక సామాజిక స్థలాన్ని కేటాయిస్తానని దానికి నిధులను సమకూర్చుకోవాలని హామీ ఇచ్చారు. అనంతరం పద్మశ్రీ దంపతులను ఘనంగా సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్. చప్పిడి వెంకటేశ్వరరావు, కాకినాడ ప్రెస్ క్లబ్ సభ్యులు పలువురు జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం జర్నలిస్టుల్లో దాగివున్న తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించారు. ఆటల్లో గెలుపొందిన వారికి నగదు, బహుమతులను పంపిణీ చేశారు.





# నేలతల్లికి నీరాజనం

**మహానంది డిసెంబర్ 05 సూర్య న్యూస్ :** మనం మట్టిని భూమాత, నేలతల్లి అని పిలవటం దాని లక్షణానికి అచ్చంగా సరిపోతుంది అని వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీర జయలక్ష్మి అన్నారు. మహానంది వ్యవసాయ కళాశాలలో గురువారం ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేల ఒక అమ్మ ఎలా అయితే తన పిల్లల్ని పెంచి, పోషించటానికి తనలోని శక్తి సన్నగిల్లేవరకూ పాటుపడుతుందో, అలాగే ఈ నేల తనలోని సారమంతా సన్నగిల్లేవరకూ మొక్కల్ని పెంచి, పోషించి ఈ భూమి మీద ఉన్న జీవజాల మనుగడకి ఆధారమవుతుంది. అయితే శక్తి సన్నగిల్లిన తల్లిని చూసుకోవాల్సిన బాధ్యత ఎలా అయితే పిల్లలకి ఉంటుందో, అలాగే నేలతల్లి అందించిన ఆహారం తింటున్న మనకి దాని గొప్పదనాన్ని గుర్తించి, దాని బాగోగులు కూడా చూసుకోవాల్సిన బాధ్యత ఉందనటంలో ఎలాంటి సందేహం లేదు అని అన్నారు. ఈ సందర్భంగా వకృత్త పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన గ్లెలి, రమ్యశ్రీ, రూప, సాయికుమార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫరీదా, డాక్టర్ శివ జ్యోతి, డాక్టర్ గీతా శిరీష, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



### మాల ధరించిన స్వాములకు అన్నదానం చేసిన మాభూమి

**పామిడి డిసెంబర్ 05 సూర్య న్యూస్** పామిడి పట్టణంలో ఉన్నటువంటి అయ్యప్ప స్వాములకు గురువారం అయ్యప్ప స్వామి దేవాలయంలో మైనార్టీ మహిళ మాభూమి అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు అనంతరం అయ్యప్ప భక్తురాలు మా బుల్లి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి అందరి దేవుడు అందరివాడు అలాంటి అయ్యప్ప స్వామి దేవాలయంలో గత నాలుగు సంవత్సరాల నుంచి అన్నదానం చేస్తూ ఉండటం నా పూర్వజన్మ సుకృతం ఎందుకంటే ఎంతోమంది ఎంత డబ్బు ఉన్నా ఎంతమంది ఉన్నా కేవలం భక్తి మార్గంలో మార్చాలంటే భగవంతు దయ ఉండాలని తెలియజేసే ఈ కార్యక్రమంలో అయ్యప్ప సోమవారం ధరించిన స్వాములందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




### హద్దు మీరుతున్న...

# ఆర్ఎంపీల వైద్యం..!

- ప్రథమ చికిత్స పేరుతో విచ్చలవిడిగా క్లినిక్ లు..!
- శంకర్ దాదాలుగా మారి... వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలు..!
- నిర్లక్ష్య ధోరణిలో జిల్లా సంబంధిత అధికారులు..!



**అనంతపురం/యాడికి బ్యూరో డిసెంబర్ 05సూర్య న్యూస్ :** చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ముందుగా గుర్తొచ్చేది ఆర్ఎంపీ డాక్టర్లే దేవుళ్లను ఎంతగా నమ్ముతారో అంతకన్నా ఎక్కువగా ఆర్ఎంపీలను నమ్ముతారు.కుటుంబంలో ఎవరికీ ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ఆర్ఎంపీ ల దగ్గరకు పరుగెత్తుకుని వెళ్తారు.అయితే ఆ గుడ్డి నమ్మకమే ఆర్ఎంపీ డాక్టర్లకు కాసుల వర్షం కురిపిస్తుండగా కొన్నిసార్లు రోగుల




ప్రాణాల మీదకు తెచ్చిపెడుతుంది. మండల వ్యాప్తంగా ఆర్ఎంపిలు క్లినిక్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండగా ఓ తెలుగు సినిమాలో చూసినట్లు అర్హత లేని శంకర్ దాదా ఎంబీబీఎస్ డాక్టర్లు ఇంజక్షన్ల దగ్గర నుండి మొదలుకొని చిన్నపాటి ఆపరేషన్లు వరకు ఎంచక్కా చేసేస్తున్నారు. మరికొందరు అదే క్లినిక్ కు అనుబంధంగా మెడికల్ షాప్స్ కూడా నిర్వహిస్తున్నారు.

**విచ్చలవిడిగా యాంటీబయోటిక్స్ వినియోగం:-** కొందరు ఆర్ఎంపీ డాక్టర్లు యాంటీ బయోటిక్స్‌తో పాటు స్టెరాయిడ్స్ వంటి వాటిని రోగులకు ఇస్తున్నారు అనేది బహిరంగ రహస్యమే. స్పెషలైజేషన్ చేసి అన్ని అర్హతలు ఉన్న డాక్టర్లు మాత్రమే రాయాల్సిన మందులను మండల వ్యాప్తంగా ఆర్ఎంపీలు రెఫర్ చేయడం ఆందోళన కలిగిస్తుంది. అంతటితో ఆగని కొందరు ఆర్ఎంపీలు అర్హత లేకున్న ప్రిస్క్రిప్షన్ రాయడంతో పాటు ప్రథమ చికిత్సకు వచ్చే రోగులకు ఇంజక్షన్లను ఇస్తున్నారు. ఆర్ఎంపీ ల దగ్గరికి వచ్చిన వారి ఆరోగ్య స్థితిపై పూర్తి




అవగాహన లేకుండా ఇస్తున్న మందులు భవిష్యత్తులో అనేక దుష్పరిణామాలకు కారణం అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాల్సిన ఆర్ఎంపి లు పరిధికి మించి వైద్యం చేయడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**ప్రైవేట్ హాస్పిటల్స్‌తో కమిషన్ దందాలు:-** పట్టణాల్లోని కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులతో పాటుగా ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్స్, పాథాలజీ ల్యాబ్స్‌తో కుమ్మక్కు అయిన ఆర్ఎంపీలు కమిషన్ దందాలకు తెర లేపారు. ప్రథమ చికిత్సకై వచ్చిన వారికి లేని రోగాలను అంటగట్టి ప్రైవేట్ ఆస్పత్రుల పాలు చేస్తున్నారు. రోగం చిన్నదే అయినా ఆ భయాన్ని పెద్దగా చూపి లక్షల్లో గుంజుతున్నారు. ఒక్కో పేషంట్‌ను రెఫర్ చేస్తే రోగాన్ని బట్టి 40% నుండి 60 %శాతం కమిషన్ ఆర్ఎంపీలకు ఇస్తూ మరికొందరు పేషెంట్లను తీసుకువచ్చే విధంగా యాజమాన్యాలు ప్రోత్సహిస్తున్నాయి.

**కఠిన చర్యలు అవసరం:** ప్రథమ చికిత్స ముసుగులో అర్హతకు మించిన వైద్యం చేస్తూ యాంటీబయాటిక్స్ స్టెరాయిడ్స్ వంటి వాటిని వాడుతున్న ఆర్ఎంపీల పట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్లు కూడా వినిపిస్తున్నాయి.ఏదైనా అనర్థం జరిగినప్పుడే మాత్రమే మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లు రైడ్స్ చేస్తున్నారని మిగిలిన సందర్భాలలో కనీసం పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ఇకనైనా ఆఫీసర్లు ఇలాంటి శంకర్ దాదా ల పై ఉక్కుపాదం మోపాలని పలువురు కోరుతున్నారు. ఆర్.ఎం.పి డాక్టర్లు చేసే వైద్యం గురించి ప్రత్యక్షంగా తీసిన ఫొటోస్ వార్త కథనంతో రేపటి సంచికలో మీ ముందుకు...

### అకాల వర్షంతో తడిసి ముద్దయిన

# మిర్చి వరి పంటలు

**ఆందోళన చెందుతున్న రైతులు**





**హొళగుంద డిసెంబర్ 05 సూర్య న్యూస్:** మండలంలో గురువారం కురిసిన అకాల వర్షంతో కోతకు వచ్చిన వరి పంట మరియు మిరప తదితర పంటలకు నష్టం వాటిల్లిందని ఆయా రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని వందవాగిలి గ్రామంలో ఉన్నటుండి అకాలంగా వర్షం పడటంతో కోత కోసి కుప్పలుగా వేసిన వరి ,మిరప తదితర పంటలు దెబ్బ తిన్నాయని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ రైతులు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు. ఎకరానికి లక్ష రూపాయలు దాకా ఆస్తి నష్టం జరిగిందని అకాల వర్షంతో నష్టపోయిన రైతన్నలు ఈసులపాటి తిమ్మప్ప, పెద్ద నరసయ్య తదితరులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని బిజెపి మండల కన్వీనర్ ప్రసాద్, కిసాన్ మోర్చా నాయకులు రామలింగ, మహేష్, తదితరులు కోరారు.

# ఉపాధ్యాయుని మరణం దారుణం

**విద్యార్థులలో క్రమశిక్షణ, భయం లోపమే బాల నేరస్తులు అవ్వడానికి కారణం**


**పులివెందుల డిసెంబర్ 05సూర్య న్యూస్** అన్నమయ్య జిల్లా రాయచోటి లోని కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం చోటు చేసుకున్న విద్యార్థుల గొడవ సద్దుమణిచే తరుణంలో విడిపిస్తున్నది విద్యా బుద్ధులు నేర్పే ఉపాధ్యాయుడు అనే విచక్షణ మరచి, దాడికి దిగడం, ఇజాజ్ అహమ్మద్ అనే ఉపాధ్యాయుడు మృతి తో దేశానికి వెన్నెముక గా నిలవాల్సిన విద్యార్థులు బాల నేరస్థులు అవ్వడానికి కారణాలు ఏమిటో, లోపం ఎక్కడనో తెలుసుకోవాలి, జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరువాత ఉపాధ్యాయుడే బాలల మార్గ నిర్దేశకుడు. అలాంటి మార్గ నిర్దేశకుల పై విద్యార్థులు దాడికి దిగే స్థాయికి దిగజారే పరిస్థితులు రావడం చాలా బాధాకరం అని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఇవే పరిస్థితులు కొనసాగితే, విద్యార్థులలో క్రమశిక్షణ, భయం లోపిస్తే భవిష్యత్ తరాలకు చీకటి రోజులే అని, పిల్లలు ఎక్కువ సమయం గడిపేది తల్లిదండ్రులు.ఆ తరువాత ఉపాధ్యాయుల వద్దనే అని, పిల్లలు తప్పు చేస్తే దండించే క్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు స్వేచ్ఛ ఇవ్వాలని అప్పుడే విద్యార్థులకు విద్యా బుద్దులతో పాటు, క్రమశిక్షణ నేర్పించి, ఉత్తమ పౌరులు గా,ఉన్నత స్థాయికి ఎదిగేలా చేస్తారని అన్నారు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



# పాడేరులో రోడ్ల విస్తరణకు ఆది నుంచి అవరోధలే..!

**ఇప్పుడు అడ్డుకొనేందుకు వర్తక సంఘం నేతల ఆరాటం ...కోర్టుకు వెళ్లేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం...?**

**పాడేరు డిసెంబర్ 05 సూర్య న్యూస్:** అల్లూరి జిల్లా కేంద్రమైన పాడేరు పట్టణంలో రోజు రోజుకు వాహనాల రద్దీ ఎక్కువైపోతుంది. దిన దిన అభివృద్ధి తో పాటు జనవస రద్దీ, పర్యాటకుల సందడి, వాహన చోదకుల రాక పోకలు చెప్పలేనంత ఎక్కువగా ఉంది. దానికి తోడు వి ఐ పి ల రాక పోకలు కూడా ఎక్కువే... పట్టణంలో రోడ్ ఇరుకుగా ఉండడంతో నిత్యం ట్రాఫిక్ సమస్యతతో సతమతం అవుతున్నారు. ఈ నేపథ్యంలో అప్పటి జిల్లా కలెక్టర్ మొదలుకొని ప్రస్తుత కలెక్టర్ వరకు రోడ్ల విస్తరణ పనులు చేయాలనే ఉద్దేశంతో ల్యాండ్ మార్క్ చేశారు. దాంతో రెవిన్యూ, పంచాయతీ, పోలీసు, ఆర్ అండ్ బి, తో పాటు ఇతర శాఖల అధికారులు సంయుక్తంగా హడావిడి చేస్తూ అప్పట్లో ఆర్ అండ్ బి రోడ్డుకి ఇరువైపులా ఉన్న దుకాణలను కాలి చెప్పించారు. కాని వర్తక సంఘం నేతలు స్థానిక గిరిజన ప్రజా ప్రతినిధులతో కుమ్మక్కై ఆది నుంచి అవరోధాలు సృష్టించినా అభివృద్ధి తో పాటు రోడ్ విస్తరణ పనులు చేయకుండా అడ్డుపడుతూనే నేటికీ వస్తున్నారు. వర్తక సంఘం నేతల సౌలభ్యం కొరకు గిరిజన ప్రజా ప్రతినిధులతో ములకత్ అయి అధికారుల పై ఒత్తిడి తీసుకొస్తూ నిరుగరుస్తు వస్తున్నారు. వల్లే అడ్డుకుంటున్నారు మనమెందుకు చెయ్యాలని భావిస్తూ పట్టించుకోకుండా గాలికి వదిలేశారు. ఒకపక్క రోడ్లు విస్తరణ పనులు చేయాలని ఉద్యమాలు చేస్తున్న గిరిజన ప్రజా ప్రతినిధులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లువ్యవహరిస్తున్నారు. గత 20 రోజుల క్రితం జిల్లా కలెక్టర్ రోడ్ విస్తరణ పనులు చేయాలని సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కాని మళ్ళీ వర్తక సంఘం నేతలు కూటమి నేతలతో కుమక్కై అమరావతి వెళ్లి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, రాష్ట్ర హోమ్ మంత్రి, కేంద్ర మంత్రి వర్యులతో కలిసిన రోడ్ విస్తరణ పనులు ఆపాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు. దీంతో తాత్కాలికంగా బ్రేక్ పడింది. దీంతో జె ఏ సి, ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాల ఉద్యమాలు చేయడం మొదలు పెట్టారు. దీంతో ఇలాగైతే కుదరదని భావిస్తూ వర్తక సంఘం నేతలు ఏకంగా హై కోర్టు కు వెళ్లి స్టే తెచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.... కాగా రోడ్ విస్తరణ పనులు జరుగుతాయో లేదో ఎటు దారి తీస్తుందో వేచిచూడాల్సిందే...






EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# మిర్యాలగూడలో ఎంసిపిఐయూ ధర్నా

### ఆరు గ్యారెంటీల అమలుపై రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్

**మిర్యాలగూడ టౌన్ డిసెంబర్ 05 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంనందు ఎంసిపిఐ యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు






ఎంసిపిఐ(యూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎంసిపిఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి మాట్లాడారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, అందులో కేవలం మహిళలకు ఉచిత బస్సు పాస్ మాత్రమే అమలు చేయడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**తక్షణమే డిమాండ్లు నెరవేర్చాలి...** వృద్ధులకు రూ. 4000 మరియు వికలాంగులకు రూ. 5000 పింఛన్లను వెంటనే అమలు చేయాలి. పేద మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వాలని వాగ్దానం అమలు చేయాలి. కౌలు రైతులకు కార్డులు పంపిణీ చేసి వారికోసం సంవత్సరానికి రూ. 15,000 అందించాలి. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ. 12,000 ఇస్తామని హామీ నెరవేర్చాలి. రద్దు చేసిన 3000 బస్సులను పునరుద్ధరించి, బస్సు సౌకర్యం లేని గ్రామాలకు తక్షణమే ఈ సేవలు అందించాలి. రైతు బంధు సాయాన్ని 10 ఎకరాలు కలిగిన అర్హులైన రైతులందరికీ అందించాలి. రైతు రుణమాఫీ మిగిలిన మొత్తాన్ని వెంటనే అమలు చేయాలి. నిరుద్యోగ భృతి రూ. 5000 ప్రతి నిరుద్యోగునికి చెల్లించాలని డిమాండ్ చేశారు.

**ప్రజా సమస్యలపై ప్రభుత్వ వైఫల్యంపై విమర్శలు..** ప్రజాస్వామ్య పునరుద్ధరణ పూర్తిగా విఫలమైందని, అడవుల్లో అమాయక ప్రజలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిలిపివేయాలని అన్నారు. ప్రజలపై జరుగుతున్న నిర్బంధ చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఎంసిపిఐ(యూ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జ్యోతి, చంద్రకళ, భరత్, నాయకులు మురళి, ప్రేమ్ కుమార్, ప్రశాంత్, కిరణ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# లింగ వివక్ష తరిమికొడితేనే సామాజిక పురోగతి

**రాయదుర్గం డిసెంబర్ 05 సూర్య న్యూస్** ఆడ కూతురుపై సమాజంలో నెలకొన్న వివక్షత తొలగిపోతేనే సమ సమాజం సాధ్యమవుతుందని వైద్యాధికారి డాక్టర్ రమేష్ మహిళా



శిశు సంక్షేమ అధికారి ఆవుల పద్మావతి ఆరోగ్య విద్య నిపుణులు లక్ష్మీనారాయణ పేర్కొన్నారు .గురువారం రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లింగ వివక్షత బాల్య వివాహాలు లింగ నిర్ధారణ పరీక్షలు మహిళా విద్య సాధికారత పెద్ద అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ వీరేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కళాశాల లోని కిషోరీలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ అనాదిగా ఆడకూతురికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించకపోతే భవిష్యత్తులో మానవ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని చెప్పారు. మాతృ శిశు మరణాల ఆడబిడ్డను గర్భం లోని చంపే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆడ మగ సమానమన్న సంస్కృతి పెరగాలని చెప్పారు లింగ వివక్షత తొలగడానికి విద్య ఆర్థిక సాధికారతే దివ్య ఔషధమని చెప్పారు బాల్యవివాహాలు అరికడతామని మహిళా హక్కులు సాధిస్తామని లింగు వివక్ష నిర్మూలిస్తామని ప్రతిజ్ఞ చేయించారు . ఈ కార్యక్రమంలో ఉమెన్ ప్రొటెక్షన్ అధికారులు అశ్విని రేణుకాదేవి సెక్రటరీ రూప మహిళా అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

### శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి

# ఏకాదశ వార అభిషేకములు




**తాళ్ళపూడి డిసెంబర్ 05 సూర్య న్యూస్ :** ఈ నెల ఏడో తారీఖు శనివారం అనగా శనివారం నాడు సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి రేపు అనగా శుక్రవారం ఉదయం ఎనిమిది గంటల నుండి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మన్యసూక్త సర్పసూక్తా పూర్వక ఏకాదశ వార అభిషేకములు లక్ష తులసి పూజ అనంతరం స్వామివారికి వార్షిక కళ్యాణ మహోత్సవం జరుపబడుతుంది భక్తులు అందరూ ఆలయానికి విచ్చేసి స్వామివారి పూజా కార్యక్రమాలను కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించవలసిందిగా కోరుచున్నాము శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామిదేవస్థానం నందు ప్రక్కిలంక జరుపబడును కావున భక్తులందరూ హాజరై తీర్థ ప్రసాదములు స్వీకరించవలసిందిగా కోరుచున్నాముఅని ఆలయ కమిటీ తెలిపారు .

### బెస్ట్ వాలంటరీ 2023-24 ప్రశంసా పత్రం

# అందుకొన్న అబ్దుల్ అలీం

**కావలి డిసెంబర్ 05 సూర్య న్యూస్** ప్రపంచ వాలంటీర్స్ డే సందర్భంగా గురువారం నెల్లూరు లోని కస్తూరిబా కళాక్షేత్రం నెహ్రూ యువ కేంద్ర జిల్లా కార్యాలయం నందు



జరిగిన కార్యక్రమంలో రహీం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, సి.ఎ.సి.ఎల్. నెల్లూరు జిల్లా కన్వీనర్, ప్రపంచ మానవ హక్కుల అవగాహనా సంఘం దక్షిణాంధ్ర రీజినల్ ఛైర్మెన్ మొహమ్మద్ అబ్దుల్ అలీం కు 2023-2024 గాను యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, నెహ్రూ యువ కేంద్ర నెల్లూరు వారిచే "బెస్ట్ వాలంటరీ సర్వీస్" ప్రశంసా పత్రంను నెహ్రూ యువకేంద్ర యూత్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్ రెడ్డి, సెట్నెల్ సీఈవో బి.శ్రీనివాసరావు, మేనేజర్ అబ్దుల్ గయాజ్ అహ్మద్ చేతుల మీదుగా ప్రశంసా పత్రమును అందుకోవడం జరిగినది. ఈ సందర్భంగా అబ్దుల్ అలీం మాట్లాడుతూ చిన్నతనం నుండి తన పెద్ద నాన్న చేస్తున్న సేవా కార్యక్రమాలు చూస్తూ తనను ఆదర్శంగా తీసుకొని తన పేరు మీదే రహీం చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి అదేబాటలో తనవంతు సేవా కార్యక్రమాలు చేస్తూ, బాల కార్మికులపై మరియు మానవహక్కులపై అవగాహనా కల్పిస్తూ, వి సేవా ఫౌండేషన్, ప్రియదర్శిని మహిళా మండలి, గుడ్ మెన్స్ ట్రస్ట్ వారితో కలిసి బ్లడ్ వారియర్స్ టీం గా ఏర్పడి ప్రభుత్వ హాస్పిటల్ లో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని పలువురు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

# కార్యనిర్వహణాధికారి గా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ

**శ్రీశైలం (దేవస్థానం ), డిసెంబర్ 05సూర్య న్యూస్ :** దేవస్థాన కార్యనిర్వహణాధికారిగా నియమితులైన యం.శ్రీనివాస రావు గురువారం రోజు పరిపాలనా భవనములో అధికార బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతల స్వీకరణకు ముందు వారు ఆలయములో శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకుని పూజాదికాలను జరిపించుకున్నారు. అధికార బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవస్థానం కార్య నిర్వహణాధికారిగా బాధ్యతలు నిర్వహించే అవకాశం రావడం తన పూర్వ జన్మసుకృతంగా భావిస్తున్నా నన్నారు. శ్రీస్వామిఅమ్మవార్లను సేవించుకునే భాగ్యం కలగడంతన శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల కృపతో ఈ అవకాశం లభించిందన్నారు. అదృష్టమన్నారు. కార్యనిర్వహణాధికారిగా భక్తులకు సేవచేసే అవకాశం కూడా లభించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. ప్రభుత్వం శ్రీశైలక్షేత్రాన్ని తిరుమల తరహాలో అభివృద్ధి చేయాలనే కృతనిశ్చయంతో ఉందన్నారు. ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి వర్యుల పవన్ కల్యాణ్ , దేవదాయశాఖా మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి , మానవ వనరుల అభివృద్ధిశాఖామాత్యులు నారా లోకేష్



, స్థానిక పార్లమెంట్ సభ్యులు శబరి , స్థానిక శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర రెడ్డి శ్రీశైలక్షేత్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉన్నారన్నారు. వారి సూచనలతోనూ మరియు ఉన్నతాధికారులు, దేవస్థాన అర్చకస్వాములు, వేదపండితులు, ఇతర సిబ్బంది సహాయ సహకారాలతో శ్రీశైలక్షేత్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు తనవంతుగా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా తనకు పూర్తి సహకారాలు అందించి క్షేత్రాభివృద్ధికి పాటుపడాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా భక్తులకు తగిన వసతి, సౌకర్యవంతమైన దర్శనం, అన్నప్రసాదవితరణ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం జరుగుతుందన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ సిబ్బంది అందరు కూడా అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా భక్తులతో మర్యాదగా మెలగాలన్నారు. రాబోయే జనవరిమాసంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలను, ఫిబ్రవరిలో శివరాత్రి బ్రహ్మోత్సవాలను, మార్చిలో ఉగాది మహోత్సవాలను నిర్వహించాల్సిఉందన్నారు. ఆయా ఉత్సవాల నిర్వహణకు ప్రణాళికబద్ధంగా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. కాగా బాధ్యతల స్వీకరణ సందర్భంగా అర్చకస్వాములు, వేదపండితులు కార్యనిర్వహణాధికారి వారికి ఆశీర్వచనాలను అందించారు. పలువురు అధికారులు, సిబ్బంది శుభాభినందనలు తెలియజేశారు.

### నేటి నుంచి మండలంలోని పలు గ్రామాల్లో

# రెవెన్యూ సదస్సులు

**దుత్తలూరు డిసెంబర్ 05 సూర్య న్యూస్ :** జిల్లా కలెక్టర్ మరియు ఆర్డీవో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలు మేరకు దుత్తలూరు మండలం లోని పలు



గ్రామాల్లో 6వ తేదీ నుంచి గ్రామ రెవెన్యూ సదస్సు సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ వై నాగరాజు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గ్రామ స్థాయిలో భూములకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించుటకు రెవిన్యూ సదస్సులు నిర్వహించాలని మార్గదర్శకాలు జారీచేసి యున్నారని, దుత్తలూరు మండల పరిధిలోని అన్ని రెవిన్యూ గ్రామములలో భూ ఆక్రమణలు, రీ-సర్వేకు సంబంధించిన భూ సమస్యలు, సర్వే నెంబర్లలో మార్పులు, వారసత్వ పేర్లు నమోదు, సరిహద్దు సమస్యలు, భూ విస్తీర్ణములో తేడాలు మరియు చుక్కల భూమి ఇతర రెవిన్యూ సమస్యల పరిష్కారము నిమిత్తము రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే మండలం లోని ఆయా గ్రామాల్లోని ప్రజలు ఈ కార్యక్రమాల్లో పాల్గొని వారి భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ మేరకు మండలం లో జరగబోయే కార్యక్రమాల షెడ్యూల్ ప్రకారం 6వ తేదీ తిమ్మాపురం గ్రామ పంచాయతీ కార్యాలయము, 7వ తేదీ తెడ్డుపాడు గ్రామ సచివాలయం,10వ తేదీ మందాలనాయుడు పల్లి గ్రామ సచివాలయం,11వ తేదీ వెంకటంపేట గ్రామ సచివాలయం, 12వ తేదీ పాపంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయము, 13వ తేదీ నందిపాడు గ్రామ సచివాలయం,17వ తేదీ నందిపాడు గ్రామ సచివాలయం (అయ్యన్నపల్లి), 18వ తేదీ దుత్తలూరు గ్రామ సచివాలయం బిట్-1, 19వ తేదీ దుత్తలూరు గ్రామ సచివాలయం బిట్-11,20వ తేదీ భైరవరం గ్రామ సచివాలయం, 24వ తేదీ రాచవారిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయము, 26వ తేదీ సోమలరేగడ గ్రామ సచివాలయం, 27వ తేదీ ఏరుకొల్లు గ్రామ సచివాలయం, 28వ తేదీ బోడవారిపల్లి రైతు భరోసా కేంద్రము, 31వ తేదీ నర్రవాడ గ్రామ సచివాలయం, 2వ తేదీ కొత్తపేట గ్రామ సచివాలయం, 3వ తేదీ బ్రహ్మేశ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు జరుగుతాయని తెలియజేశారు.

## పల్లకి సేవలో శ్రీ వెంగమాంబ అమ్మవారు

**దుత్తలూరు డిసెంబర్ 05 సూర్య న్యూస్** దుత్తలూరు మండలం, నర్రవాడ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వెంగమాంబ పేరంటాలు అమ్మవారి దేవస్థానంలో గురువారము



సందర్భంగా శ్రీ వెంగ మాంబ అమ్మవారికి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తల సమ క్షంలో ఆలయ అర్చకులుచే ఉదయం అభిషేకం కార్యక్ర మము, ప్రత్యేక చందన అలంకారము, కుంకుమా ర్చన మరియు ఉదయం 11గంటలకు పల్లికిసేవ, మహానైవేద్యము కార్యక్రమ ములు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పొంగళ్ళు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమము నిర్వహించడం జరిగిందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు మరియు కార్యనిర్వాహణాధికారి సిబ్బంది తెలిపారు.

### ఏజాస్ అహ్మద్ టీచర్ పై దాడిచేసి హత్య చేసిన ఘటనను

# తీవ్రంగా ఖండిస్తున్నాం

### ఉపాధ్యాయులకు దిక్కెవరు...ప్రభుత్వమే రక్షణ కల్పించాలి..!

### విద్యాసంస్థలు బంద్ ప్రకటిస్తున్నాం: అపుస్మా జిల్లా అధ్యక్షులు బిజ్జం.సుబ్బారెడ్డి

**నంద్యాల ప్రతినిధి డిసెంబర్ 05 సూర్య న్యూస్** అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రాంతంలోని ఓ పాఠశాలలో ఉపాధ్యాయుడిపట్ల విద్యార్థులు వ్యవహరించిన తీరు దారుణమని, ఈ



విచారకర సంఘటనను ఖండిస్తున్నామని నంద్యాల జిల్లా ప్రవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి అన్నారు. అపుస్మా నంద్యాల జిల్లా అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజ్జం మాట్లాడుతూ అనునిత్యం విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు తీసుకెళ్లాలని తపించే ఉపాధ్యాయులకు జరుగుతున్న పరిణామాలకు దిక్కెవరన్నారు. పరబ్రహ్మ స్వరూపమైన గురువుకు విద్యార్థులను సరైన మార్గంలో ఉంచాలని దండిస్తే రాక్షసుడు అంటారు, లేకపోతే దండగమారోడు అంటారు నిర్ణయం ఎటూ తేల్చుకోలేక సతమతమవుతున్నామని అన్నారు. విద్యార్థులను శిక్షించే క్రమంలో ఏదైనా సమస్య ఉత్పన్నమైతే రకరకాల సంఘాల నుంచి వచ్చే విమర్శలు దాడులు ప్రభుత్వ అధికారుల ఒత్తిళ్లతో బిక్కు బిక్కుమంటూ వృత్తిలో కొనసాగుతున్నామన్నారు. ఓవైపు కుటుంబ ఒత్తిళ్ళు, ఆరోగ్య ఆర్థిక ఒత్తిళ్ళు ఉన్నప్పటికీ గౌరవ మర్యాదలకోసం వృత్తిలో కొనసాగుతూ విద్యార్థి ఎదుగుదలే తన ప్రపంచంగా భావిస్తున్న ఉపాధ్యాయులకు రక్షణ కరువైందన్నారు. కావున ప్రభుత్వం ఈ అంశంలో పునరాలోచించాలని కోరారు. విద్యావ్యవస్థపై ఉపాధ్యాయుల విధి విధానాలపై విద్యార్థి సంఘాలు చూపుతున్న మరియు చేస్తున్న దుష్ప్రచారాలు వ్యతిరేఖతలే ఈ పరిస్థితులకు కారణాలన్నారు. చదువురాని, ప్రతిభ లేని, దుర్వ్యాసనాలకుగురై జీవనం కొనసాగిస్తున్న కొన్ని నకిలీ విద్యార్థి సంఘాలనాయకులు గురువుల పట్ల సామాజికంగా ప్రతికూలతలు వ్యక్తం చేసి విద్యార్థుల్లో నెగెటివ్ భావాలు, నిర్లక్షపు భావాలు రావడానికి ప్రధాన కారకులని బిజ్జం అన్నారు. ఇప్పటికైనా ఈ కూటమి ప్రభుత్వ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయులకు, విద్యాసంస్థలకు చట్టబద్ధత రూపంలో రక్షణ చర్యలు చేపట్టాలని బిజ్జం అభ్యర్థించారు. అలాగే ఉపాధ్యాయుడి మరణంపై ఆవేదన వ్యక్తం చేస్తూ జిల్లాలో ఉన్న అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకుల మరియు మేధావి సంఘాల నాయకుల సంఘీభావంతో మద్దతు కోరుతూ రేపు విద్యాసంస్థలు బంద్ ప్రకటించాలనికోరుతున్నాం. ఈ సమావేశంలో జిల్లా సెక్రటరీ భాస్కర్, ట్రెజరర్ హుస్సేన్ భాషా పాల్గొన్నారు.

## మంత్రులను సన్మానించిన ఈడిగ సంఘం నాయకులు

**గోరంట్ల డిసెంబర్ 05 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,రాష్ట్ర బీసీ సంక్షేమ జౌళి శాఖ మంత్రి సవితమ్మ ను గురువారం పెనుగొండ నియోజకవర్గ ఈడిగ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ కియో కార్ల పరిశ్రమను సందర్శించడానికి విచ్చేసిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను మంత్రి సవితమ్మ



ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రులకి పుష్పగుచ్చం అందజేసి దుశ్శాలవతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు కొల్లుకుంట అంజినప్ప, పెనుగొండ నియోజకవర్గ ఈడిగ సంఘం నాయకులు హిందూపురం పార్లమెంట్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, పెనుగొండ నియోజకవర్గ కమిటీల అధ్యక్షులు,ఎక్స్ జెడ్పిటిసి చిన్నప్పయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

### ఈ నెల 07న జిల్లా అంతటా జరిగే మెగా పేరెంట్ టీచర్స్

# సమావేశాలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 05 సూర్యన్యూస్** తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుతున్న పాఠశాలల్లో వసతులు, విద్యాబోధనను మెరుగుపరిచే నిమిత్తం ఈ నెల 7న నిర్వహిస్తున్న మెగా పేరెంట్-టీచర్స్ సమావేశాల్లో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు. మెగా పేరెంట్-టీచర్స్ సమావేశాల నిర్వహణ ఏర్పాట్లపై గురువారం అమరావతి నుంచి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక కమిషనర్ కోనా శశిధర్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ విద్యాశాఖ అధికారులతో కలిసి హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మీడియా ప్రతినిధులు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనలో నాణ్యతను పెంచడంతోపాటు మెరుగైన వసతులు కల్పించే లక్ష్యంతో ఈనెల 7న అన్ని ప్రభుత్వ పాఠశాలలోనూ తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సదస్సులు నిర్వహించడం జరుగుతుం దన్నారు. జిల్లాలో 933 ప్రైమరీ పాఠశాలలు, అప్పర్ ప్రైమరీ 94, హైస్కూలు 253 మొత్తం 1,280 పాఠశాలల్లో ఈ సమావేశాలు నిర్వహించడానికి ఇప్పటికే పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులందరికీ ఆహ్వాన



పత్రికలు పంపించడం జరిగిందన్నారు. ఈ సమావేశాలు సక్రమంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు సూచించిన సలహాలు సూచనలు మేరకు తమ పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉన్న పాఠశాలకు సంబంధించి భవిష్యత్తులో అవసరమైన విధి విధానాలు రూపకల్పనకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందన్నారు. ఇది ఒక మంచి అవకాశంమని తప్పనిసరిగా తల్లిదండ్రులు ఈ సదస్సులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోరారు. తమ పిల్లల సమగ్ర వివరాలతో కూడిన ప్రోగ్రాస్ కార్డులను తల్లిదండ్రులకు ఈ సందర్భంగా అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రత్యేకంగా జిల్లాలో 35 పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య సమాచారంతో కూడిన కార్డులు కూడా పంపిణీ చేయనున్న ఉన్నారు. జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున అధికారులు ఈ సమావేశాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి పటిష్టంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపరచాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా విద్యాశాఖ అధికారి పీ.రమేశ్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వాముల
# ఇరుముడి కార్యక్రమం

### అయ్యప్ప నామస్మరణతో మరుమోగిన ఆలయం





**నందవరండిసెంబర్ 05 సూర్య న్యూస్** నందవరం లో వెలసిన శ్రీ వీరమనికంఠ ఆలయంలో 41 రోజులు అయ్యప్ప స్వాములు దీక్ష ముగించుకుని చివరి రోజున గురువారం అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు . అలాగే గురుస్వాములు భూపాల్ స్వామి, భీమశేఖర్, వెంకటేష్,స్వాములు ఆధ్వర్యంలో హరిహరపుత్ర అయ్యప్పస్వామి మహాపడి పూజ వైభవంగా జరిగింది. నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆలయం మార్మోగింది. ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఇరుముడి ధరించిన అయ్యప్ప స్వామి భక్తులు కేరళలోని వెలసిన అయ్యప్ప స్వామికి ఇరుముడితో బయలుదేరినట్లు గురు స్వాములు తెలిపారు. గురుస్వాములు అందరూ భక్తిభావం అలవర్చుకున్నప్పుడే శాంతియుత సమాజం నెలకొంటుందన్నారు.

## చలో విజయవాడ కార్యక్రమం
# విజయవంతం చేద్దాం

### బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు

**పాడేరు డిసెంబర్ 05 సూర్య న్యూస్:** చలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేద్దామని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గురువారం సమర సత సేవా సంస్థ ఆధ్వర్యంలో కుంచపల్లి





గ్రామం లో నిర్వహించిన హిందూ సమ్మేళనం లో అయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు, ఈ సంద ర్భంగా అయన మాట్లాడుతూ... హైందవ ధర్మ రక్షణ కోసం హైందవ శంఖారావ సభను విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడ కేంద్రం గా భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు, హిందూ దేవాలయాలకు స్వయం ప్రతి పత్తి కల్పించడం, దేవాలయాల్లో పని చేస్తున్న అన్య మతస్థులను వేరే శాఖ కు బదిలీ చెయ్యడం, హిందూ దేవాలయాల ఆవరణలో ఇతర మతస్థుల వ్యాపారాలను నియంత్రించడం, దేవాలయాల అర్చకులకు 10 వేలు గౌరవ వేతనం ఇవ్వడం,దేవాలయాల పై దాడులకు పాల్పడుతున్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవటం, ఆలయాల్లో వచ్చిన ఆదాయం హిందూ ధర్మ రక్షణ మరియు అభివృద్ధికి మాత్రమే వినియోగించడం, దేవాలయాల బోర్డు ల్లో భక్తులకే చోటు కల్పించడం, పూజ కైంకర్యాలు శ్రద్ద గా నిర్వహించడం వంటి ప్రధాన అంశాలతో ఈ బహిరంగ సభ ఉంటుందన్నారు, అల్లూరి జిల్లా నుంచి వేలాదిగా తరలి వెళ్లి సభను విజయవంతం చేయాలాని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, ఎస్ఎస్ఎఫ్ మండల కన్వీనర్ గళ్ళేరు సుబ్బారావు,బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కిల్లో గణేష్, హిందూ సంఘాల సభ్యులురంధి.బొంజుబాబు,బోయిని మత్య కొండ బాబు, గళ్ళేలి అప్పల కొండా, కిల్లో రమణ మూర్తి, పేటెలి చిన్న బాలన్న తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ గా
# నామకరణం చేయాలి

### కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ నల్లప్ప

**బుక్కరాయసముద్రం నవంబర్ 05 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఉన్న స్థలాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ గా నామకరణం



చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ నల్లప్ప అధికారులను కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మండల రెవెన్యూ అధికారులు మరియు ఇతర ప్రభుత్వ కార్యాలయంలో జరపాలని కోరారు అదేవిధంగా రాజ్యాంగం నిర్మాత అని వర్గాల ప్రజలకు హక్కుల కోసం పోరాడి అనేక చట్టాలను రూపొందించి రాజ్యాంగంలో పొందుపరిచారని సింగనమల నియోజవర్గంలో ఎక్కడ కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి అనే నామకరణం లేదని ఈ కూడలి అనంతపురం విజయవాడ గూగూడు ఇతర ప్రాంతాలను కలిపితే కేంద్రముగా ఉన్నదని ఇప్పటికైనా అధికారులు స్పందించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ గా నామకరణం చేయించి పంచాయతీ తీర్మానం చేసి ప్రదర్శన బోర్డును ఏర్పాటు చేయించాలని కె.వి.పి.ఎస్ సంఘం కోరుతున్నది తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ నల్లప్ప , సిపిఎం మండల కార్యదర్శి రుద్రాక్షలకుల్లాయప్ప , కమిటీ సభ్యులు నాగేంద్ర ,సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# రామాలయంలో ఘనంగా మహా పడి పూజ

### హరిహర పుత్రుడికి పంచామృతాలతో అభిషేకం...తిలకించిన ఎమ్మెల్యే పాయం, తహశీల్దార్

### గురు స్వాములు పాడిన భక్తి, భజన పాటలు ఉత్తేజం పరిచి పెడతుల్లు ఆడిన స్వాములు..భక్తులను ఆకర్షించిన మహాపడి మండపం

**మణుగూరు డిసెంబర్ 05 సూర్య న్యూస్:** మండలంలోని సమితిసింగారం పంచాయితీలో ప్రతిష్టించిన శ్రీశ్రీశ్రీ కోదండ



రామాలయం ఆలయం ఆవరణలో బుధవారం శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయం పీఠం గురు స్వామి పాటి వెంకటేశ్వరరావు పద్దెనిమిదోవ పడి సంధర్భంగా మహాపడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కోదండ రామాలయం అర్చకులు భానుప్రకాష్ శర్మ ముందుగా మహపడి పద్దెనిమిది మెట్ల ముందు గౌరమ్మను చేసి గురుస్వామి పాటి తో కలశ పూజ చేయించారు. అయ్యప్ప సోదరులైన అగ్రజా గణాధిపతి గణపయ్యకు, సుబ్రహ్మణ్యం స్వామికి అష్టోత్తర నామాలతో పూజలు చేశారు. అనంతరం హరిహర పుత్రుడైన అయ్యప్ప స్వామికి ప్రీతికరమైన రోజు బుధవారం కావడంతో పంచామృతాలతో అభిషేకం చేశారు. కన్నె స్వాములతో పద్దెనిమిది మెట్లపై పెట్టిన దీపాలను వెలిగించారు. మణుగూరు, పినపాక నుండి వచ్చిన గురుస్వాములు మాలలు ధరించిన స్వాములను భజన పాటలతో అలరించారు. ఈ మహపడి పూజ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, స్థానిక తహశీల్దార్ రాఘవ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అయ్యప్ప



స్వామిని దర్శించుకొని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. అనంతరం గురుస్వామి పాటి వెంకటేశ్వరరావును శాలువాతో సత్కరించారు. దైవ భక్తుడు, మండల ప్రజలకు సుపరిచితుడు,



ప్రజా పాలనాధికారి తహశీల్దార్ రాఘవ రెడ్డి దంపతులు అందరూ బాగుండాలి అందులో నేను ఉండాలని అయ్యప్పస్వామిని దర్శించుకొని వేడుకున్నారు.

**భజన పాటలకు పెడతుల్లు ఆడిన స్వాములు...** శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయం పీఠం గురుస్వామి పాటి వెంకటేశ్వరరావు పద్దెనిమిదోవ పడి సందర్భంగా నిర్వహించిన మహపడి కార్యక్రమంలో గురుస్వాములు భక్తి



రంజింప చేసే పాటలు పాడి స్వాములకు ఉత్తేజాన్ని నింపారు. మాల ధరించిన స్వాములు భక్తిలో లీనమై అయ్యప్పస్వామిని మేలుకొల్పే విధంగా పెడతుల్లు ఆడుతూ నృత్యాలు చేశారు. మూడు దశాబ్దాలకు పైగా మాలధరించి ఎంతో మందికి మాలలు వేసి నియమ నిష్ఠలతో దీక్షలు చేస్తున్న స్వాములకు అన్నదానం, విరుముడి కట్టి, శబరిమల కొండకు పాదయాత్ర, సైకిల్ యాత్రలు చేసిన దైవం తో భావించే కాళీమాత పీఠం గురుస్వామి స్వర్గీయ ఉప్పల సత్యనారాయణ స్వామికి ఆయన శిష్యులు పాట రాసి పాడి స్మరించుకున్నారు. గురు స్వాములు పాడిన భజన పాటలకు మాలధరించిన స్వాములు, మాల ధరించని భక్తులతో మండపం అంతా అయ్యప్ప శరణు ఘోషతో సందడి వాతావరణం నెలకొంది. పాటి గురు స్వామి దంపతులు రాత్రి 11 గంటలకు మహపడి వెలిగించిన అనంతరం స్వాములకు, భక్తి శ్రద్ధలతో తిలకించిన భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## బీవీ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను
# ప్రారంభించిన ఎమ్మెల్యే

### గత వైసీపీ ప్రభుత్వం క్రీడలకు కూడా రాజకీయం చేసింది


**ఎమ్మిగనూరు టౌన్ డిసెంబర్ 05 సూర్య న్యూస్** ప్రతి ఏడాది జరిగే శ్రీ నీలకంటేశ్వర స్వామి జాతర సందర్భంగా మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి స్మారక అంతర్రాష్ట్ర క్రికెట్



టోర్నమెంట్ ను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా మాజీ సీఎం ఎన్టీఆర్ మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మేరకు క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి భారీ గజమాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత 8 ఏళ్ల నుండి బీవీ మోహన్ రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మిగనూరు క్రీడాకారుల కోసం నిర్వహిస్తున్నామని తెలిపారు. 2019 వైసీపీ అధికారం వచ్చాక క్రీడా పోటీలకు కూడా రాజకీయం చేసిందని మండిపడ్డారు. టోర్నమెంట్ నిర్వహించడానికి వైసిపి మైదానం కూడా ఇవ్వలేదన్నారు. క్రీడాకారులు ప్రోత్సహించాలంటే ఒక టీడీపీ ప్రభుత్వంతో సాధ్యమవుతుంది అన్నారు. ప్రతి క్రీడాకారుడు ఓటమి గెలుపును సమానంగా స్వీకరించి ముందుకు పోవాలని సూచించారు. ఎమ్మిగనూరు క్రీడాకారుల పాటు అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ లో దాదాపు 136 జట్లు రావడం సంతోషకరమన్నారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని క్రీడాకారులను సూచించారు. అనంతరం క్రికెట్ ఆడి ఎమ్మెల్యే బీవీ గారు క్రికెట్ ఆడి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్లు సురేష్ చౌదరి, రంగస్వామి గౌడ్, దోమ భీమేష్, ముల్లా జహీర్ అహ్మద్, భార్గవ్ యాదవ్, బసరుకోడు వీరేంద్ర, కృష్ణ తేజ నాయుడు, సోగనూర్ రాఘవేంద్ర, శంకర్ గౌడ్, అమనుల్లా, యు. రఘు, నాగలదిన్నె సుధీర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి భరోసా

**పులివెందుల డిసెంబర్ 05 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ సొసైటీనందు 1600 మంది రాష్ట్రవ్యాప్తంగా పార్ట్ టైం టీచర్స్ గా పని చేయుచున్నారు




వీరందరూ గతంలో యువ గలం పాదయాత్ర నందు నారా లోకేష్ ని కలిసి వారి సమస్యలను వివరించారు, అందులోని ముఖ్యమైన సమస్య అయినటువంటి పార్ట్ టైం టీచర్స్ యొక్క ఉద్యోగ భద్రత మరియు జీతాల పెంపుదల పై యువగలం పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన హామీని త్వరగా నెరవేర్చమని రామ్ గోపాల్ రెడ్డి కి పులివెందుల సాంఘిక సంక్షేమ శాఖ సొసైటీ గురుకులంలోని పార్ట్ టైం టీచర్స్ అందరూ మరొకసారి విన్నవించారు. వీరందరికీ త్వరలోనే హామీని నెరవేరుస్తామని రాంగోపాల్ రెడ్డి టీచర్లకు భరోసా ఇచ్చారు.

## సుహృద్భావ వాతావరణంలో మెగా పేరెంట్స్ టీచర్స్
# సమావేశాన్ని నిర్వహించాలి

### ఆయా మండలాల్లో ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఎంఈఓలు సమన్వయంతో పని చేయాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు డిసెంబరు 05 సూర్య న్యూస్** డిసెంబరు 7 వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని సుహృద్భావ వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా

కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ నుండి మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహణ ఏర్పాట్లపై మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఎంఈఓలు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబరు 7వ తేదీన జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని అధికారులను ఆదేశించారు.. ఆయా మండలాల్లో ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఎంఈఓలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎంపీ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను, ఇతర ప్రజా ప్రతినిధులను ఆహ్వానించడం జరిగిందన్నారు. వీరంతా తమ ప్రాంతాల్లోని పాఠశాలల్లో జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో పాల్గొంటారన్నారు..అందరూ ఒక పాఠశాలకు ఒకొక్కరు ఒక పాఠశాలలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారందరికీ పిల్లలకు మిడ్ డే మీల్స్ మెనూ ప్రకారం భోజనం పెడతామో అదే విధంగా భోజనం అందించాలని కలెక్టర్ ఆదేశించారు..ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఎంఈఓలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా డిఈఓ కార్యాలయం నుండి వచ్చిన బ్యాక్ డ్రాప్ ను అన్ని చోట్ల ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని డాక్యుమెంటేషన్ చేయాలన్నారు ..పాఠశాల పూర్వ విద్యార్థులను కూడా ఈ కార్యక్రమంలో హాజరయ్యేలా ఆహ్వానం పంపాలన్నారు . విద్యార్థులకు సంబంధించిన హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్ అన్నింటినీ పంపిణీ చేయాలన్నారు. తల్లిదండ్రులతో సమావేశాలు సుహృద్భావ వాతావరణంలో జరగాలని, పిల్లలు పురోగతి గురించి తెలియచేసే సమయంలో తల్లిదండ్రులు బాధపడకుండా సున్నితంగా తెలియచేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు..తల్లిదండ్రుల సలహాలు, సూచనలు కూడా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ పెరగాలని కలెక్టర్ సూచించారు.. ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఎంఈఓలతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని సీటింగ్ అరేంజ్మెంట్స్, ఫుడ్ అరేంజ్మెంట్స్ ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సబ్ కలెక్టర్, ఆర్డీవోలను ఆదేశించారు. కొంతమంది హెడ్మాస్టర్ లు, ఎం ఈ వో లతో కలెక్టర్ మాట్లాడి ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డిఈఓ శామ్యూల్ పాల్, డిఎస్ఓ రాజా రఘువీర్, డిపిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


# భక్తుల మనోరథాన్ని అధిరోహించిన సిరుల తల్లి

### వైభవంగా రథోత్సవం..భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు

**తిరుపతి డిసెంబర్ 05సూర్య న్యూస్** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన గురువారం ఉదయం రథోత్సవం కన్నులపండుగగా జరిగింది. ఉదయం 8 గంటలకు రథోత్సవం మొదలై ఆలయ నాలుగు మాడ వీధుల్లో సాగింది.భక్తులు పెద్ద సంఖ్యలో రథాన్ని లాగారు. సర్వాలంకార శోభితమైన రథంలో ప్రకాశించే అలమేలు మంగ సకలదేవతా పరివారంతో వైభవోపేతంగా తిరువీధులలో విహరించే వేళలో ఆ తల్లిని సేవించిన భక్తుల కోరికలు సిద్ధిస్తాయని విశ్వాసం. రథోత్సవం ఉత్సవం మాత్రమే కాదు. భక్తుల హృదయక్షేత్రాలలో తాత్త్వికబీజాలు విత్తే ఒక యజ్ఞం. సింగారించిన పాలకడలి గారాలపట్టిని దర్శించిన వారికి జన్మాదిదుఃఖాలు నశించి, మోక్షం లభిస్తుంది.రథోత్సవం అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి రథమండపంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, పన్నీరు, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేస్తారు. అనంతరం అమ్మవారికి



విశేషంగా అలంకారం చేస్తారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వవాహనంపై అమ్మవారు దర్శనంఇవ్వనున్నారు. రథోత్సవంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, ఈవో జె.శ్యామలరావు, జేఈవో వీర బ్రహ్మం, ఎఫ్ ఏ అండ్ సిఏఓ బాలాజీ, సిఈ సత్యనారాయణ,



ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ఆలయ అర్చకులు బాబు స్వామి,ఇతర అధికారులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రుద్రకోట ఘనంగా జరిగిన

# పాలిటెక్ ఫెస్ట్

**కావలి డిసెంబర్ 05 సూర్య న్యూస్ :** సాంకేతిక విద్యాశాఖ ఎస్ వి రీజియన్ పాలిటెక్ ఫెస్ట్ రుద్రకోటలోని పాలిటెక్నికల్ కాలేజీలో ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు రీజియన్ లోని 8 కాలేజీల 166 మంది పిల్లలు 12 మంది గైడ్లు పాల్గొనడం జరిగింది. ఇందులో 56 ప్రాజెక్టులు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి కూటమి ఎమ్మెల్యే దగ్గు మాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. విద్యార్థుల ను ఆయన ఉద్దేశించి మాట్లాడుతూ సాంకేతికపరంగా మంచి విజ్ఞానాన్ని సంపాదించుకొని దేశాన్ని సాంకేతిక రంగంలో ముందు వరుసలో నిలిపి ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపి దేశానికి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వెయ్యాలి, ప్రతి విద్యార్థి ఒక మంచి మిత్రుని ఎన్నుకోవాలని చీకట్లోనే కాంతిని, నష్టాల్లోనే లాభాన్ని కష్టాల్లోనే సుఖాన్ని అవమానాల్లోనే సన్మానాన్ని, ఓటమిలోనే గెలుపుని సాధించాలి రాబోవు రోజుల్లో కావలి నియోజక వర్గానికి అనేక భారీ పరిశ్రమలను తీసుకొని వచ్చి కావలిలిని ఆంధ్రప్రదేలో ప్రముఖ పారి శ్రామిక వాడగ తీర్చిదిద్దుతానని చెప్పాడు. రీజినల్ జాయింట్ డైరెక్టర్ నిర్మల్ కుమార్ ప్రియా మాట్లాడుతూ ఈ రోజు పెట్టిన 56 ప్రాజెక్టులలో ఎలక్ట్రికల్ జనరేషన్ కు సంబంధించిన 3 ప్రాజెక్టులు ఎక్సలెంట్ అన్నారు. 1). స్టెప్స్ ఎక్కేటప్పుడు మెకానికల్ ఎనర్జీని ఎలక్ట్రికల్ ఎనర్జీ గా మార్చడం. 2). వేస్ట్ ని మండించి పరమల్ ఎనర్జీని ఎలక్ట్రికల్ ఎనర్జీగా మార్చడం 3). వ్యవసాయంలో నీరు పారేటప్పుడు సెన్సార్ ఉపయోగించి ఎక్కడ అయితే నీరు తగ్గుతుందో అక్కడ వెంటనే మోటారు ఆనై నీరు రావడం, నీరు రాగానే సెన్సార్ గ్రహించి మోటారు ఆగిపోవడం. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల ను సాంకేతికపరంగా అభివృద్ధి చేసి కాలేజీని ప్రగతి పదములో ఉండే అందుకు చర్యలు తీసుకుంటాం అని అన్నారు. ప్రాజెక్టులు ఎక్సలెంట్ అన్నారు. 1). స్టెప్స్ ఎక్కేటప్పుడు మెకానికల్ ఎనర్జీని ఎలక్ట్రికల్ ఎనర్జీ గా మార్చడం. 2). వేస్ట్ ని మండించి పరమల్ ఎనర్జీని ఎలక్ట్రికల్ ఎనర్జీగా మార్చడం 3). వ్యవసాయంలో నీరు పారేటప్పుడు సెన్సార్ ఉపయోగించి ఎక్కడ అయితే నీరు తగ్గుతుందో అక్కడ వెంటనే మోటారు ఆనై నీరు రావడం, నీరు రాగానే సెన్సార్ గ్రహించి మోటారు ఆగిపోవడం. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల ను సాంకేతికపరంగా అభివృద్ధి చేసి కాలేజీని ప్రగతి పదములో ఉండే అందుకు చర్యలు తీసుకుంటాం అని అన్నారు.




## ప్రాణం పోయిన తర్వాత...

# అయ్యో పాపం అంటున్న అధికారులు..!

**నిద్ర మత్తులో కరెంట్ అధికారులు..!**

**పామిడి డిసెంబర్ 05 సూర్య న్యూస్** పట్టణంలో మధ్యకాలంలో విద్యుత్ తీగలు రోడ్డున పడినప్పుడు గత నెల రోజుల కిందట కాలష డాబా సమీపంలో యువకునికి కరెంట్ షాక్ తగిలి దాదాపు 10 లక్షలు వైద్యం కోసం ఖర్చు చేసిన కొద్ది రోజులకే పామిడి పట్టణానికి చెందిన వెంకటేష్ అనే యువకుడు సంత మార్కెట్ సమీపంలో విద్యుత్ లైన్లు కిందికి తగిలి కరెంటు షాక్ తో మరణించారు ఇంత జరుగుతున్న కరెంట్ అధికారులు మాత్రం నిద్ర మత్తులో ఉన్నారని ఒకే ఒక కారణం పామిడి పట్టణంలో నిరంతరం భక్తులతో కిటకిటలాడుతున్నటువంటి భోగేశ్వర దేవాలయాలకు వెళ్ళేటప్పుడు విద్యుత్ తీగల కిందపడిన ఆ కాలనీకి చెందిన కరెంట్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం బిల్లులు వసూలు చేయడానికి సరిపోయేలా వ్యవహరిస్తున్నారు ప్రమాదం జరిగిన తర్వాత అయ్యో పాపం అని ప్రజాప్రతినిధులు అధికారులు పది నిమిషాల్లో మౌనం పాటించి వెళ్ళిపోతున్నారు కానీ మృతి చెందిన వారి కుటుంబాలు వీధిన పడ్డారు ఇంత జరుగుతున్నా కరెంటు అధికారులు కానీ ఏ మాత్రం జిల్లా అధికారులు గానీ స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది ఇప్పటికైనా కరెంట్ అధికారులు స్పందించి ఎక్కడ ప్రమాదం జరగకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



## డెంగ్యూ మలేరియాలపై గ్రామాల్లో

# అవగాహన కల్పించాలి

**రీజనల్ డైరెక్టర్ త్యాగరాజు**

**రుద్రవరం డిసెంబర్ 05 సూర్య న్యూస్** గ్రామాలలో డెంగ్యూ, మలేరియా లపై ప్రజలకు అవగాహన కల్పించాలని మలేరియా రీజనల్ డైరెక్టర్ త్యాగరాజు అన్నారు. గురువారం మండలంలోని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన , మలేరియా జోనల్ అధికారి లక్ష్మణ నాయక్ లు తనిఖీ చేశారు. ఈ సందర్భం గా ఆరోగ్య కేంద్రం పరిసరా లను, వైద్య కేంద్రంలోని పరికరాలను , కొత్తగా నమోదైన కేసుల వివరాలను, పలు రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక వైద్యాధికారి బాబు ,వైద్య సిబ్బందితో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్య సేవల నిమిత్తమై వచ్చే ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటూ సరైన సమయంలో వైద్య సేవలను అందించాలన్నారు. గ్రామాలలో డెంగ్యూ ,మలేరియా జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఇబ్బందికి సూచించారు. స్థానిక వైద్యాధికారి బాబు, సూపర్వైజర్ భూలక్ష్మి, మలేరియా సబ్ యూనిట్ అధికారి శివచంద్రారెడ్డి , వైద్య సిబ్బంది ఉన్నారు.



# నేటి నుండి రెవెన్యూ సదస్సులు

**రుద్రవరం డిసెంబర్ 05 సూర్య న్యూస్** నేటి నుండి రైతుల భూ సమస్యలు ,ఇతర రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని తహసిల్దారు మల్లికార్జున రావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగ బోవు రెవెన్యూ సదస్సుల లో భాగంగా రుద్రవరం మండలం లో 6-12-2024 వ తేదీ నుండి 8-01-2025 వ తేదీ వరకు ప్రతి రెవెన్యూ గ్రామం లో ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని వారికి గల భూ సమస్యలు/ఇతర రెవెన్యూ సమస్యలను పరిష్కారం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో తహసీల్దారు మరియు సిబ్బంది, ఎండోమెంట్ ,వక్ఫ్ అధికారులు పాల్గొంటారన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి రశీదు ఇచ్చిన 45 దినముల లోగా సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.



## ధాన్యం సేకరణలో అవకతవకలకు పాల్పడితే...

# కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**కృష్ణా /మచిలీపట్నం బ్యూరో డిసెంబర్ 05 సూర్య న్యూస్ :** ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహించినా, అవకతవకలకు పాల్పడినా అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వ్యవసాయ, రెవెన్యూ శాఖ సిబ్బంది, అధికారులను హెచ్చరించారు. గురువారం మధ్యాహ్నం ఆయన కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి తహసిల్దార్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఇతర రెవెన్యూ సిబ్బందితో ధాన్యం సేకరణ ప్రక్రియకు తీసుకోవాల్సిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రం (ఆర్.ఎస్.కె) నుంచి అనుమతి లేకుండా ఒక్క ధాన్యం బస్తా కూడా మిల్లుకు వెళ్లడానికి వీల్లేదని, దీనిని ఉల్లంఘించినా లేదా దళారులను ప్రోత్సహించినా వెంటనే సంబంధిత అధికారి, సిబ్బందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం సేకరణ విషయంలో కొంతమంది టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు దళారులను ప్రోత్సహిస్తూ తోడ్పాటు అందిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఇంకొంతమంది వారే దళారులుగా అవతారమెత్తి లబ్ధి పొందుతున్నారన్న ఫిర్యాదులు అందాయని, అదే నిజమైతే అట్టి వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. దళారులు ఎవరైన రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిస్తే పైఅధికారులకు సమాచారం అందించాలని సూచించారు. రైతు సేవ కేంద్రం వద్ద నమోదు చేసిన తేమ శాతమే తుది నిర్ణయమని, ఈ విషయంలో మిల్లుల వద్ద ఎలాంటి బేరాలు ఉండకూడదని, రైతుకు నష్టం వాటిల్లేల వ్యవహరించవద్దని కస్టోడియన్ అధికారులకు సూచించారు. ప్రస్తుతం యంత్రాల ద్వారా కోసిన పంట ఇంకా 1.2 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించవలసి ఉన్నదని, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్న నేపథ్యంలో ధాన్యం సేకరణలో ఒత్తిడిని తగ్గించేందుకు కోతలను వాయిదా వేసుకునేలా రైతులను అవగాహన పరచాలని సూచించారు. తద్వారా వారికి పూర్తి మద్దతు ధర లభించే అవకాశం ఉందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్ పద్మావతి, పౌర సరఫరాల శాఖ అధికారిణి వి పార్వతి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పద్మ దేవి, జిల్లా సహకార అధికారి కే చంద్రశేఖర్, ఏడి మణిధర్ తదితరులు కలెక్టర్ తో పాటు పాల్గొన్నారు.



# ఏజెన్సీలో పోస్టల్ సేవలు విస్తరించండి

**జిల్లా కలెక్టర్ ఎ .ఎస్ దినేష్ కుమార్**


**పాడేరు డిసెంబరు 05 సూర్యన్యూస్:** గిరిజన ప్రాంతంలో పోస్టల్ సేవలను మరింత విస్తరించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. గురు వారం ఆయన కార్యాలయంలో పోస్టల్ అధికారులతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ అధికారులకు తగిన సహాయ సహకారాలు అందిస్తామని జిల్లాలో అదనంగా ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. 18 వేల మందికి ఇంకా ఆధార్ కార్డులు జారీ చేయవలసి ఉందన్నారు. పోస్టాఫీసుల ద్వార కేంద్ర, రాష్ట్ర నగదు బదిలీ పథకాలు లబ్దిదారులకు అందించడానికి లబ్దిదారులకు పోస్టల్ ఖాతాలు ప్రారంభించాలని చెప్పారు. జిల్లాలో గ్రామ్ సడక్ సర్వే పూర్తి చేసామని, రానున్న రెండు, మూడేళ్లలో పూర్తి స్థాయిలో మారు మూల గ్రామాలకు రహదారులు నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. కర్నూలు రీజన్ పోస్టు మాస్టర్ జనరల్ ఉపేంద్ర మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే విధంగా కేంద్ర ప్రభుత్వం అనేక పోస్టల్ పథకాలను అమలు చేస్తుందన్నారు. జిల్లాలో 434 పోస్టాఫీసులు ఉన్నాయన్నారు. ఖాతాదారుల ప్రభుత్వ పథకాలు పొందడానికి ఖాతాలను మ్యాపింగ్ చేస్తున్నామన్నారు. కిసాన్ సమ్మాన్, సుకన్య సమృద్ధి యోజన, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్సు, పాస్ సేవా కేంద్రాలు, ఆధార్ కార్డు నమోదు సేవలు అందిస్తున్నామన్నారు. పోస్టల్ పొదుపు ఖాతాలు, నేషనల్ సేవింగ్ సర్టిఫికేట్ల జారీ గురించి వివరించారు. పోస్టల్ ఖాతా దారులకు మరింత మెరుగైన సేవలను అందిస్తామన్నారు. ఈ సమావేశంలో అనకాపల్లి పోస్టల్ అధికారి కె. శ్రీనివాస్, పాడేరు పోస్టల్ ఇనస్పెక్టర్ వై. దిలీప్, సిపి ఓ, కె. ఎస్. ఆర్. కె. పట్నాయక్, పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## టిడిపిలో తారస్థాయికి చేరుకున్న

# వర్గ విభేదాలు..!

**దేవనకొండ డిసెంబర్0 5 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీలో వర్గ విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయని మండల ప్రజలలో చర్చనీయంగా మారింది. ఆలూరు ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ కాదని దేవనకొండలో సభ్యత కార్యక్రమంలో నమోదుకు పత్తికొండ ఎమ్మెల్యే, వైకుంఠం జ్యోతి రావడం తో దేవనకొండ మండలంలో ప్రజలు ఆశ్చర్యానికి గురి అయ్యారు. ఇప్పటికే నియోజకవర్గ ఇన్చార్జ్ మార్పులు,చేర్పులు జరుగుతాయని సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న సంగతి అందరికీ తెలిసిందే. కార్యకర్తలు ఎటువైపు వెళ్ళాలో తెలియక అయోమయంలో ఉన్నారు. వర్గ విభేదాలు ఉండడంతో అధికారంలో ఉన్న కూడా కార్యకర్తల్లో ఉత్సాహం కనిపించడం లేదు. కానీ పార్టీ అధినేత ఏమాత్రం నియోజకవర్గ ఇంచార్జ్ మార్పులపై ప్రకటన ఇవ్వక పోయిన కార్యకర్తల్లో కాస్త సంధిగ్ధత ఏర్పడింది. వీరభద్ర గౌడ్ వర్గము గురువారం జరిగిన సభ్యత కార్యక్రమంలో ఏ ఒక్కరు కూడా హాజరు కాకపోవడంతో వర్గ విభేదాలు ఉన్నట్లు ప్రజలలో వినికిడి. పార్టీ అధినేత ఆలూరు నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.



## మార్కెట్లో విక్రయించిన ధరను

# కాఫీ రైతులకు చెల్లిస్తాం

**జిల్లా కలెక్టర్ ఎ.దినేష్ కుమార్**

**పాడేరు డిసెంబరు 05 సూర్య న్యూస్:** గిరిజన రైతులను సేకరించిన కాఫీని బహిరంగ మార్కెట్లో విక్రయించిన ధరను కాఫీ రైతులకు చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ వెల్లడించారు. గురువారం కలెక్టరేట్లో విలేఖరులతో మాట్లాడుతూ కాఫీ పళ్లు వస్తున్నాయని చెప్పారు. కాఫీ కి ముందుగా ఎఫెక్స్ కమిటీ నిర్ణయం మేరకు పళ్లుకు కిలోకు రూ.44 లు పార్చిమెంటుకు రు .285 లు చెల్లించడానికి నిర్ణయించిందన్నారు. ఈ ఏడాది 2 వేల టున్నుల కాఫీ పళ్లను సేకరించడానికి లక్ష్యంగా నిర్దేశించామని అన్నారు. కాఫీ రైతులకు కాఫీ ధర తక్కువ చెల్లిస్తారని అపోహ పడకూడదన్నారు. మంచి ధరను చెల్లిస్తామన్నారు. జిసిసి అధికారులు సంతలకు వెళ్ల కుండా రైతుల దగ్గరకు పెళ్లి కాఫీ సేకరిస్తారన్నారు. నామ మాత్రం రుసుముతో వారపు సంతల్లో పార్చెమెంట్ తేమ పరిశీలనకు స్టాల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. తేమ శాతం పరిశీలన అనంతరం కాఫీని విక్రయించాలని రైతులకు సూచించారు.






## జాతీయ రహదారుల నిర్మాణాం

# వేగవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్**

**పాడేరు డిసెంబరు05 సూర్య న్యూస్:** నిధులు కొరత లేదని ఎస్. దినేష్ కుమార్ జిల్లా లో జాతీయ రహదారుల నిర్మాణాలకు నిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. పేర్కొన్నారు. భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లింపులు చేయాలన్నారు. గురువారం కలెక్టరేట్ నుండి సబ్ కలెక్టర్లు, జాతీయ రహదారి అధికారులు, రహదారుల భవనాలు శాఖ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో సమస్యల పరిష్కారంపై ఆరాతీసారు. 51 ఇ రహదారి నిర్మాణంలో సమస్యలు లేవని, అందరికి చెల్లింపు చేయడం జరుగుతోందని జాతీయ రహదారి అధికారులు వివరించారు. రంప చోడవరం, చింతూరు డివిజన్లలో జాతీయ రహదారి 30 లో చిన్న చిన్న సమస్యలున్నాయని కొద్దిరోజులో చెల్లింపులు పూర్తి చేస్తామని ఇంజనీరంగ్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులకు చెల్లింపులు చేయాలని సూచించారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించడానికి సబ్ కలెక్టర్లు ప్రతిపాదనలు పంపించాలని దానిని ప్రభుత్వానికి పంపిస్తామని కలెక్టర్ చెప్పారు. భూ సేకరణపై పోలీసులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్ర పర్యటనలు చేసి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో పాడేరు, రంపచోడవరం సబ్ కలెక్టర్లు సౌర్యమన్ పటేల్, కల్పశ్రీ జాతీయ రహదారి, రహదారులు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అనాధ మహిళ అంత్యక్రియలు పూర్తి చేసిన...

# యాడికి మేఐహెల్ప్యు ఫౌండేషన్

**తాడిపత్రి డిసెంబర్ 05 సూర్య న్యూస్** మండలంలోని బుగ్గ వద్ద గుడారం వేసుకొని జీవిస్తున్న కడ్డీల లక్ష్మీదేవి అనే అనాథ మహిళ గురువారం ఉదయం చనిపోవడం జరిగింది. మృతురాలికి సంభందించి బంధువులు గానీ , స్నేహితులు గానీ ఎవరు లేకపోవడం వల్ల అక్కడ స్థానికంగా ఉన్న వారు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారికి విషయం తెలియజేశారు. అంత్యక్రియలు పూర్తి చేయడానికి ఖర్చులు కూడా మీరే పెట్టుకోవాలి అని చెప్పడంతో, ఫౌండేషన్ సభ్యులు, దాతల సహకారంతో అంత్యక్రియల కార్యక్రమం పూర్తి చేశామని ఫౌండేషన్ వారు తెలియజేశారు. అంత్యక్రియలే కార్యక్రమానికి సహకరించిన దాతల వివరాలు (హైదరాబాద్) చిన్నపురెడ్డి శివరామిరెడ్డి 500 చిట్టెం రెడ్డి రామసుబ్బారెడ్డి 300, నిచ్చెన మెట్ల చంద్రశేఖర్ 100, దూదేకుల మస్తాన్ 100, చౌడం శ్రీధర్ 100,జోన్నల వెంకటేష్ 500, రూపాయలను ఇచ్చి మృతురాలి అంత్యక్రియలు వారి సంప్రదాయ పద్ధతిలో పూర్తి చేయడానికి సహకరించారని ఫౌండేషన్ సభ్యులుతెలియజేశారు. మండ లంలో నే కాక చుట్టుపక్కల 30 కిలోమీటర్ల పరిధిలో మా ఫౌండేషన్ వారికి విషయం తెలియజేస్తే అంత్యక్రియల కార్యక్రమానికి వెనకడుగు వేయకుండా పూర్తి చేస్తామని ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు చందగాని ధ్రువ నారాయణ, టి. లక్ష్మీకాంతమ్మ, చింతా నర సింహ,కావలిసుధాకర్ (వెంకటాంపల్లి) పాల్గొనడం జరిగింది.





## స్పెషల్ సమ్మరీ రివిజన్-2025 కు సంబంధించి డిసెంబరు 24వ తేదీ లోపు క్లెయిమ్స్, అభ్యంతరాలను పరిష్కరించాలి

**నియమ నిబంధనల ప్రకారం పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు డిసెంబరు 05 సూర్య న్యూస్ :** స్పెషల్ సమ్మరీ రివిజన్-2025 కు సంబంధించి నవంబర్ 28వ తేదీ వరకు తీసుకున్న క్లెయిమ్స్, అభ్యంతరాలను డిసెంబరు 24వ తేదీ లోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఈఆర్ఓలు, తహశీల్దార్లను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ నుండి స్పెషల్ సమ్మరీ రివిజన్-2025 పై ఈఆర్ఓలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్-2025 కు సంబంధించిన క్లెయిమ్స్, అభ్యంతరాలు నవంబరు 28వ తేది వరకు తీసుకోవడం జరిగిందని, వీటిని డిసెంబరు 24వ తేదీ లోపు నియమ నిబంధనలు ప్రకారం జాగ్రత్తగా పరిష్కరించాలని ఈఆర్ఓలను ఆదేశించారు.. ప్రతి క్లెయిమ్ సంబంధిత ఎవిడెన్స్ లతో ఒక ఫైల్ లా ఉండాలన్నారు. ప్రతి ఫైల్లో అప్లికేషన్, ఇచ్చిన నోటీసు, ఎంక్వైరీ స్టేట్మెంట్, స్పీకింగ్ ఆర్డర్, తగిన ఆధారాలు ఉండాలన్నారు. బల్క్ అప్లికేషన్స్ వచ్చినప్పుడు త్రీ మెన్ కమిటీ వెరిఫై చేయాలన్నారు. జిల్లాకు త్వరలో రోల్ అబ్జర్వర్ వచ్చే అవకాశం ఉందని, తాను కూడా తనిఖీ చేస్తానని కలెక్టర్ తెలిపారు..ఇందుదకు సంబంధించిన రికార్డ్స్ ,ఫైల్స్ అన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. అనంతరం ఈఆర్ఓలు, తహసీల్దార్లతో మాట్లాడి పెండింగ్ లో ఉన్న క్లైమ్స్, అభ్యంతరాలను నిర్దేశించిన గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. రేపటి నుండి రెవెన్యూ సదస్సులు ప్రారంభంకానున్న సందర్భంగా వచ్చిన దరఖాస్తును ముందుగా ఒకటికి రెండు సార్లు చదివి అర్థం చేసుకొని, వెరిఫై చేసి వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.. అనంతరం రెవెన్యూ సదస్సుల్లో ఏ విధమైన దరఖాస్తులు వస్తాయి, వాటిని ఏ విధంగా పరిష్కారం చెయ్యాలని పలు ఉదాహరణలతో కలెక్టర్ వివరించారు. వచ్చిన దరఖాస్తులు సర్వే కి సంబంధించిందా లేక రెవెన్యూ కు సంబంధించిందా, సివిల్ వివాదమా, కుటుంబ వివాదమా అని పరిశీలించి, వాటిని ఆయా కేటగిరీల వారీగా విభజించుకోవాలని కలెక్టర్ సూచించారు.. సమస్యల పరిష్కారానికి ఇది మంచి అవకాశం అని సమస్యలను పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు న్యాయపరంగా అండగా ఉంటాం

**సీనియర్ సివిల్ జడ్జ్ తంగమణి**

**ప్యాపిలి డిసెంబర్ 05సూర్య న్యూస్ :** ప్యాపిలి స్థానిక సెక్రెడ్ కార్యాలయ సమీపంలో సెక్రెడ్ సంస్థ - ప్యాపిలి విభిన్న ప్రతిభావంతుల సహాయ సహకార సంఘం, విశ్వక్రాంతి, పల్లవి మండల దివ్యాంగుల సమాఖ్యలు ప్యాపిలి, డోన్ మండలాల ఆధ్వర్యంలో






అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల వారోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా దివ్యాంగులంతా ఆర్టీసీ బస్టాండ్ నుండి దివ్యాంగుల కార్యాలయం వరకు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. అనంతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డోన్ సీనియర్ సివిల్ జడ్జ్ తంగమణి మాట్లాడుతూ 2016 దివ్యాంగుల హక్కుల చట్టం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేసి దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేయాలని, దివ్యాంగులకు న్యాయపరంగా అండగా ఉంటామని అన్నారు. మండల న్యాయ సేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు అవసరమైన న్యాయ సేవలు ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు. ఎస్సై మధుసూదన్ మాట్లాడుతూ దివ్యాంగులను కించపరిస్తే దివ్యాంగుల హక్కుల చట్టం సెక్షన్ 92 ప్రకారం 6 నెలల నుండి ఐదు సంవత్సరముల వరకు కారాగార శిక్ష, జరిమానా ఉంటుందని తెలిపారు. సెక్రెడ్ డైరెక్టర్ తిప్పన్న మాట్లాడుతూ సెక్రెడ్ స్వచ్ఛంద సంస్థ 2004 లో కర్నూలు జిల్లాలో మొట్టమొదట దివ్యాంగుల పునరావాస కార్యక్రమాలు ప్రారంభించిందని తెలిపారు. ప్రస్తుతం 21 మండలాలలో దాదాపు 11,000 మంది దివ్యాంగులను సంఘటితపరచి 21 మండల దివ్యాంగుల సమాఖ్యలు ఏర్పాటు చేసి వారంతట వారే స్వతంత్రంగా ఎదగడానికి కృషి చేస్తుందని తెలిపారు. ఉపాధి హామీ పథకం ఏపీవో రవీంద్ర పాల్గొని మండలంలో ఎక్కడాలేని విధంగా దివ్యాంగులకు ఉపాధి హామీ పనులు ప్యాపిలి మండలంలో కల్పిస్తున్నామని తెలియజేశారు. మాజీ ఎంపీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ దివ్యాంగులకు తెలుగుదేశం ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఇళ్లపట్టాలు ఇళ్ల స్థలాలు కేటాయింపులో ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. ప్యాపిలి ప్రాథమిక వైద్య కేంద్రం వైద్యాధికారి నితీష్ మాట్లాడుతూ వికలత్వాన్ని త్వరితగతిలో గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం చాలా అవసరమని అందుకు తగ్గట్లుగా అవసరమైన క్యాంపులను ఏర్పాటుచేసి అవగాహన కల్పిస్తామని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమ సంఘం నుండి బాబాసాహెబ్ గారు తిరుపతయ్య హాజరై దివ్యాంగులకు వారి సంఘం తరఫున అవసరమైన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల నాయకులు ఎల్లప్ప, సెక్రెడ్ ఫిజియోథెరపిస్ట్ మారుతి ప్రసాద్, సెక్రెడ్ కోఆర్డినేటర్ శివశంకర్, ఆర్డిడబ్ల్యు వాసుదేవుడు,రాజు, వీరేషమ్మ, ఉరుకుందమ్మ, వెంకటేష్, ప్యాపిలి విభిన్న ప్రతిభావంతుల సహాయ సహకార సంఘం అధ్యక్షులు రంగస్వామి, ఉపాధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శులు లక్ష్మీదేవి, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల పర్యవేక్షణలో రెవెన్యూ సదస్సులు

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా జి లక్ష్మీశ**

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 05 సూర్యన్యూస్** రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో నేటి నుండి నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులు విజయవంతానికి జిల్లా




అధికారులను పర్యవేక్షకులుగా నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా జి లక్ష్మీశ ప్రకటనలో తెలిపారు జిల్లాలో 320 రెవెన్యూ గ్రామ పంచాయతీల పరిధితో పాటు విజయవాడ, నందిగామ, జగ్గయ్యపేట, ఇబ్రహీంపట్నం, తిరువూరు,పట్టణ వార్డు సచివాలయ పరిధిలో ఈనెల 6వ తేదీన రెవెన్యూ సదస్సులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సదస్సులు విజయవంతంగా నిర్వహించేందుకు ఒక్కోక్క మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారిని పర్యవేక్షకులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన్నట్లు కలెక్టర్ తెలిపారు.

## విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా క్షుణ్ణంగా వాహనాల తనిఖీలు







**నంద్యాల టౌన్ డిసెంబర్05 సూర్య న్యూస్** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐ.పి.ఎస్ నంద్యాల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ నేరానివారనే లక్ష్యంగా విజిబుల్ పోలిసింగ్,ఎన్ఫోర్స్మెంట్ పనులు జరగాలని ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలో అన్నీ పోలీసు స్టేషన్ పరిదులలో ప్రతి రోజు పోలీసు అదికారులు సదరు కార్యక్రమాలను నిర్వహించడం జరిగుతుంది ఈ కార్యక్రమంలో భాగంగా గత రెండు రోజులలో మట్కా,జూదము,అక్రమ మద్యం, డ్రంకన్ %డ% డ్రైవ్,రోడ్డు ప్రమాదాల నివారణకు మోటార్ విహికల్ ఆక్ట్ ను కట్టుదిట్టంగా అమలు చెయ్యడంతో పాటు విశ్రుత తనిఖీలు నిర్వహించడం జరిగింది చేశారు.ఇందులో భాగంగా జిల్లాలో పోలీసు అదికారులు వారి సిబ్బంది సహాయంతో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు చేపట్టగా మొత్తం 37 కేసులు నమోదు చేసి 36 వాహనాలు సీజ్ చెయ్యడం జరిగింది. ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా 116 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేయడం జరిగింది.జిల్లాలో మోటార్ వెహికల్ చట్టం అమలుచేస్తు 910 కేసులు నమోదు చేసి 5,08,395/- రూపాయలను జరిమాన విదించడం జరిగింది.డోన్ సబ్ డివిజన్ పరిదిలో పేకాట ఆడుచున్న వారిపై దాడి చేసి కేసులు నమోదు చెయ్యడంతో పాటు 05 మందిని అరెస్ట్ చేసి 5720/- రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది.జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ పనులలో భాగంగా జిల్లా పోలీసు అధికారులు నాటు సారా స్థావరాలపై మరియు అక్రమ మద్యం విక్రయదారులపై దాడి చేసి కేసులు నమోదు చెయ్యడంతోపాటు 50 లీటర్ల నాటు సారాయి,17 (180 ఎం.ఎల్) అక్రమ మద్యం బాటిళ్లను స్వాదినం చేసుకోవడం జరిగింది

## 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగనవాడి కేంద్రాలకు పంపండి

**రుద్రవరం డిసెంబర్ 05 సూర్య న్యూస్ :** 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని అంగన్వాడి కార్యకర్తలు మనోజ, రాజ్యలక్ష్మి, పద్మావతి




ఉపాధ్యాయుడు రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం యల్లా వత్తుల, ఢీ కొట్టాల, చిన్నకంబలూరు అంగన్వాడి కేంద్రాలలో బాల్య సంరక్షణ మరియు విద్య పై ప్రీ స్కూల్ చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆట, పాట,మాట,కథ, సృజనత్మకత, సంసిద్దాతః, శాశ్రీయపరిజ్ఞానం వంటి కార్యక్రమం లు నిర్వహించి పిల్లల మేదో వికాసానికి, భాషభివృద్ధికి, మానసిక అభివృద్ధి కి అంగన్వాడీ కేంద్రాలు దోహద పడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయాలు , పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

**అడిషనల్ ఎస్పీ సుబ్బరాజు**

**గోపాలపురం డిసెంబర్ 05 సూర్య న్యూస్:** ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ సమయం ముగిసే నాటికి గోపాలపురం నియోజకవర్గ




పరిధిలోని గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల, 99% ఓట్లు నమోదు అయ్యాయి. గోపాలపురం మండలంలో మొత్తం ఓటర్లు,54 మంది కాగా 52 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 96% నమోదయింది. దేవరపల్లి మండలంలో ఓటర్లు.90 పోలైన ఓట్లు 88 , 98 నమోదు,,నల్లజర్ల మండలంలో ఓటర్లు139 , పోలైన ఓట్లు 132 95% నమోదయింది. రూట్ నంబర్ 8 గల బస్సులో బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచి జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం పోలీస్ బందోబస్తుతో ఎస్ఐకే .సతీష్ కుమార్ ఆధ్వర్యంలో తరలించారు. ఎన్నికల ప్రక్రియను అడిషనల్ డిఎస్పి సుబ్బరాజు పరివేక్షించి జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు ముగిసినట్లు ఆయన తెలిపారు, పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సెక్టోరల్ అధికారిని కే యాదవల్లి, డీఎస్పీ దేవరాజ్, ఏ ఈ ఆర్ వో కే అజయ్ బాబు రూట్ ఆఫీసర్ కె .రాజు ఉన్నారు.

**సమీకృత దాన తయారీపై డెమో రిలయన్స్ ఫౌండేషన్ (ఆర్డిప్)**

## డెమో కార్యక్రమం

**కర్నూలు బ్యూరో డిసెంబర్05 సూర్య న్యూస్:** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం ఆలూరు మండల పరిధిలోని అరికెర తాండ గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఆర్డీప్




సంస్థల ఆధ్వర్యంలో మేకలు, గొర్రెలు పిల్లలకు సమీకృత దాన తయారీపై డెమో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కె.వి.కె బనవాసి శాస్త్రవేత్త నిరంజన్ రెడ్డి, ఆర్డీప్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అఫ్రీన్ పవన్ మరియు సంస్థ ప్రతినిధి నాగరాజులు మాట్లాడుతూ మన దేశంలో వ్యవసాయం, జీవనోపాధి మరియు గొర్రెలు, మేకలు పెంచడం యొక్క ప్రాముఖ్యతను గూర్చి వివరించారు. గ్రామస్థాయిలోని రైతులు తమ జీవన ప్రమాణాలు మెరుగుపర్చుకోవడంలో ఎంతగానో సహాయపడతాయని సూచించారు. అంతేకాకుండా, కరువు పరిస్థితుల వలన మేకలు, గొర్రెలకు మేత కొరత ఏర్పడడం, తద్వారా రోగ నిరోధక శక్తి తగ్గిపోవడం, పాల ఉత్పత్తి తగ్గడం మరియు సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం గురించి జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్రీన్ మాట్లాడుతూ, ఆలూరు మండలం అరికెరతాండ గ్రామంలో గొర్రెలు మరియు మేకల కోసం సమీకృత దానాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా రైతులు తమ జీవనోపాధిని మెరుగు పరుచుకోవచ్చని తెలియజేశారు. రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఆర్డీప్ సంస్థలు ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు మరియు శిక్షణలు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఉచితంగా దాన పంపిణీ మరియు స్థానిక సమీకృత దాన తయారీపై డెమో కార్యక్రమంను వివరించారు.నిరంజన్ రెడ్డి సమీకృత దాన తయారీ విధానాన్ని వివరించారు. మొక్కజొన్న పొడి, వేరుశనగ చెక్క, బియ్యం బ్రాండ్, శనగ పొట్టు, ఖనిజ మిశ్రమం, ఉప్పు, బెల్లం ఇవన్ని కలిపి సమతుల్య మిశ్రమం తయారుచేసి, గొర్రెలు, మేకలకు మంచి పౌష్టికాహారం అందించవచ్చు అని వివరించారు. ఈ విధంగా తయారుచేసిన దానాతో పశువుల దానాకు మంచి ఫలితాలు వస్తాయి, అంటే పెరుగుదల మరియు పాల ఉత్పత్తి మెరుగుపడతాయన్నారు. రైతులు పంటలలో, పశువులలో, చిన్న జీవాలలో సలహాలు మరియు సూచనల కోసం రిలయన్స్ ఫౌండేషన్ యొక్క టోల్-ఫ్రీ నెంబర్ 1800-419-8800 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కె.వి.కె బనవాసి శాస్త్రవేత్త నిరంజన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ తిక్క స్వామి, ఆర్డీప్ సంస్థ ప్రతినిధులు అఫ్రీన్ పవన్, నాగరాజు, గ్రామాభివృద్ధి సంఘం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

**నిఘా నేత్రాలున్న తెలంగాణకి తరలి వెళ్ళుతున్న....**

## ప్రభుత్వ ఉచిత ఇసుక

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్06 సూర్య న్యూస్** జగ్గయ్యపేట మండలం ముక్త్యాల గ్రామం నుండి ప్రభుత్వ ఉచిత ఇసుక యద్దేచ్ఛగా తెలంగాణ తరలిపోతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి పట్టిష్టమైన నిఘా నేత్రాలు రెవెన్యూ మరియు సరిహద్దు చెక్ పోస్ట్ ఉన్నప్పటికి జగ్గయ్యపేట రోడ్డులో అగ్రహారం సత్తెమ్మ గుడి వద్ద నుండి ముక్త్యాల గ్రామం వైపు ఉచిత ఇసుక ట్రాక్టర్లలో వెళ్ళుతున్నదని గమనించడం జరిగింది.ఆ ఇసుక ట్రాక్టర్ పందుల ఫాం వద్ద రోడ్డ పై ఆగి ఉన్న లారీ వెనుక ఆపి ఆ లారీ వెంబడి ఉచిత ఇసుక ట్రాక్టర్లు నిఘా నేత్రలు,సరిహద్దు చెక్ పోస్ట్ మీదుగా కోహన్సె కెమికల్ కర్మాగారం దొండపాడు రోడ్డు తెలంగాణ పరిసరాలలోకి రెండు ట్రాక్టర్లు ట్రాక్టర్ల ముందు లోడింగ్ కోసం ఒక్క లారీ తారసబడది.ఈ విషయమై చిల్లకల్లు పోలీసు వారికి సంబంధిత రెవెన్యూ వార్లకు ఫోన్ ద్వారా సమాచారాని తెలియజేయడం జరిగింది.ఇది షరామామూలే అని ప్రజలు భావిస్తున్నారు.ఈ తతంగం అంత ప్రతి రోజు రాత్రి పగలు అనే తేడా లేకుండా తెలంగాణ రాష్ట్రాన్నికి ప్రభుత్వ ఉచిత ఇసుకని తరలించి అక్రమాలు పెద్దల పేరు చెప్పుకొని సొమ్ము చేసుకుంటున్నారని పలువురు నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇంత జరుగుతున్న ఇసుక తరలింపు వారితో అధికారులు రహస్య ఒప్పందం జరిగినట్లు,వారానికి ఒక్కటి రెండు కేసులు మాత్రమే ఇసుక వాహనాల పై అధికారులు నమోదు చేసుకునేటట్లు ప్రజల నుండి విమర్శలు వినిప్పిస్తున్నాయి.ఇంత తంతు జరుగుతున్న అసలు మైనింగ్ సిబ్బంది ఉన్నారా లేదా అనిపిస్తుంది.స్థానిక అధికారులు మాత్రం ప్రేక్షక పాత్రకే పరిమితం అయ్యారనే వాదనలు




వినిపిస్తున్నాయి.ఉచిత ఇసుక పేదలకు అందాలనే ఉద్దేశం సాక్షాతు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను సైతం అధికారులు పట్టించుకోవడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి.ఎవ్వరి వత్తిళ్లు ఉన్నాయో పెరుమాళ కి ఎరుక.తెలంగాణ రాష్ట్రానికి తరలించే ఇసుకను ఆపేది ఎవ్వరు.నిఘా నేత్రాలున్న తెలంగాణకి తరలి వెళ్ళుతున్న ప్రభుత్వ ఉచిత ఇసుక ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్06 సూర్య న్యూస్ ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ముక్త్యాల గ్రామం నుండి ప్రభుత్వ ఉచిత ఇసుక యద్దేచ్ఛగా తెలంగాణ తరలిపోతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి పట్టిష్టమైన నిఘా నేత్రాలు రెవెన్యూ మరియు సరిహద్దు చెక్ పోస్ట్ ఉన్నప్పటికి జగ్గయ్యపేట రోడ్డులో అగ్రహారం సత్తెమ్మ గుడి వద్ద నుండి ముక్త్యాల గ్రామం వైపు ఉచిత ఇసుక ట్రాక్టర్లలో వెళ్ళుతున్నదని గమనించడం జరిగింది.ఆ ఇసుక ట్రాక్టర్ పందుల ఫాం వద్ద రోడ్డ పై ఆగి ఉన్న లారీ వెనుక ఆపి ఆ లారీ వెంబడి ఉచిత ఇసుక ట్రాక్టర్లు నిఘా నేత్రలు,సరిహద్దు చెక్ పోస్ట్ మీదుగా కోహన్సె కెమికల్ కర్మాగారం దొండపాడు రోడ్డు తెలంగాణ పరిసరాలలోకి రెండు ట్రాక్టర్లు ట్రాక్టర్ల ముందు లోడింగ్ కోసం ఒక్క లారీ తారసబడది.ఈ విషయమై చిల్లకల్లు పోలీసు వారికి సంబంధిత రెవెన్యూ వార్లకు ఫోన్ ద్వారా సమాచారాని తెలియజేయడం జరిగింది.ఇది షరామామూలే అని ప్రజలు భావిస్తున్నారు.ఈ తతంగం అంత ప్రతి రోజు రాత్రి పగలు అనే తేడా లేకుండా తెలంగాణ రాష్ట్రాన్నికి ప్రభుత్వ ఉచిత ఇసుకని తరలించి అక్రమాలు పెద్దల పేరు చెప్పుకొని సొమ్ము చేసుకుంటున్నారని పలువురు నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇంత జరుగుతున్న ఇసుక తరలింపు వారితో అధికారులు రహస్య ఒప్పందం జరిగినట్లు,వారానికి ఒక్కటి రెండు కేసులు మాత్రమే ఇసుక వాహనాల పై అధికారులు నమోదు చేసుకునేటట్లు ప్రజల నుండి విమర్శలు వినిప్పిస్తున్నాయి. ఇంత తంతు జరుగుతున్న అసలు మైనింగ్ సిబ్బంది ఉన్నారా లేదా అనిపిస్తుంది.స్థానిక అధికారులు మాత్రం ప్రేక్షక పాత్రకే పరిమితం అయ్యారనే వాదనలు వినిపిస్తున్నాయి.ఉచిత ఇసుక పేదలకు అందాలనే ఉద్దేశం సాక్షాతు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను సైతం అధికారులు పట్టించుకోవడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి.ఎవ్వరి వత్తిళ్లు ఉన్నాయో పెరుమాళ కి ఎరుక.తెలంగాణ రాష్ట్రానికి తరలించే ఇసుకను ఆపేది ఎవ్వరు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# విద్యార్థుల శ్రమానుభవ శిబిరం

**జగ్గయ్యపేట డిసెంబర్ 05 సూర్యన్యూస్** వత్సవాయి మండలంలోని మక్కపేట గ్రామంలో" గ్రామీణా పని అనుభవ కార్యక్రమం" లో భాగంగా బాపట్ల వ్యవసాయ




కళాశాల విద్యార్థులు గురువారం నుండి వారం రోజులపాటు శ్రమానుభవ శిబిరం నిర్వహిస్తున్నారు. జాతీయ సేవ పథకానికి అనుసంధానంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో వారం రోజుల పాటు వివిధ సేవ కార్యక్రమాలు జరగనున్నాయి. బాపట్ల కళాశాల ప్రముఖులు యన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాకె శ్రీనివాసులు, డా కె సీతారామ్ బాబు పర్యవేక్షణలో ఈ సేవా కార్యక్రమాలు జరపనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివ, జగ్గయ్యపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గాంధీ మక్కపేట గ్రామ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు,, గ్రామ పంచాయితీ సెక్రటరీ గోపి కృష్ణ, గ్రామ సొసైటీ చైర్మన్ బ్రహ్మం, రైతు నాయకులు రమేష్,నాగేశ్వర రావు,నరసింహ రావు, తిరుపతయ్య పలువురు రైతులు పాల్గొన్నారు.

### వివాహ వేడుకలకు హాజరైన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి

# చెంచల బాబు యాదవ్

**దుత్తలూరు డిసెంబర్ 05 సూర్య న్యూస్** దుత్తలూరు మండలం ఏరుకొల్లు గ్రామంలో టిడిపి మాజీ జడ్పీటీసీ సభ్యులు పాముల సుబ్బరాయుడు కుమార్తె వివాహనికి టిడిపి



రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చెంచుల బాబు యాదవ్ హాజరై నూతన వధువు సుధారాణి యాదవ్ ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వివాహ కార్యక్రమంలో ఆయన వెంట దుత్తలూరు మండల మాజీ అధ్యక్షులు శ్రీకుర్తి రవీంద్ర బాబు, మాజీ మండల కన్వీనర్ ఉండేలా గురవారెడ్డి, మరియు టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నేటి నుండి రెవిన్యూ సదస్సులు

### భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

### డిసెంబర్ 6 నుండి జనవరి 8 వరకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ బృందాల పర్యటన

### జాయింట్ కలెక్టర్. కార్తీక్

**నెల్లూరు డిసెంబర్0 5సూర్య న్యూస్** జిల్లాలో నేటి( 6వ తేది) నుండి జనవరి 8 వరకు ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల



కార్తీక్ వెల్లడించారు. గ్రామాలలో రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నదన్నారు .భూ సమస్యలకు సంబంధించిన అభ్యం తరాలను సదస్సులలో అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. సమస్యలపై బాధితులు ప్రభుత్వం చుట్టూ తిరగకుండా ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి పరిష్కరించాలనే ఉద్దేశంతో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నదన్నారు. భూ కొలతలలో తేడాలు,సర్వే నంబర్లలో మార్పులు ,వారసత్వ పేర్ల నమోదు, సరిహద్దు సమస్యలు, భూవిస్తీర్ణంలో తేడాలు ,రీ సర్వేలో తప్పులు ,కబ్జాలతో ప్రజలు కోల్పోయిన భూములు, అసైన్డ్, చుక్కల భూముల వంటి వాటిపై వినతులు స్వీకరించి పరిష్కరిస్తామన్నారు. సదస్సుల నిర్వహణ కోసం ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని జిల్లా కలెక్టర్ నియమించారన్నారు .సదస్సులకు మండల తాసిల్దారులతో పాటు భూముల విషయానికి సంబంధించిన రెవెన్యూ డిటిలు, ఆర్.ఐ లు,వీఆర్వోలు, సర్వేయర్లు ,వక్ఫ్ ,అటవీ అధికారులు హాజరవు తారన్నారు.భూములకు సంబంధించిన అన్ని రికార్డులతో రెవెన్యూ బృందాలు హాజరు కావాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు .రీ సర్వేలో వచ్చిన ఫిర్యాదులు నిబంధనల ప్రకారం గ్రామ పెద్దలు , సర్పంచ్ ల సమక్షంలో వివరించి పరిష్కరిస్తామన్నారు. ఈ సదస్సులు గ్రామాలలో ఉదయం 9 గంటలకు ప్రారంభ మవుతాయన్నారు. రైతులు, ప్రజల నుండి అందిన పిటిషన్లను పీజీఆర్ఎస్ లో నమోదు చేస్తారని పరిష్కరించగలిగిన అక్కడికక్కడే పరిష్కరించడంతోపాటుమిగిలినవి ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. రెవెన్యు సదస్సులను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

### రాజవరం రజకుల సమస్యను

# పరిష్కరించిన ఎమ్మెల్యే బండారు

### రజక చైతన్య సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కాకినాడ రామారావు

**ఆత్రేయపురం డిశంబర్ 05 సూర్య న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో రజకులపై దాడులు పెరిగాయని ఇటువంటి దాడులను వెంటనే అరికట్టాలని రజక చైతన్య సేవా సంస్థ రాష్ట్ర



అధ్యక్షులు కాకినాడ రామారావు డిమాండ్ చేశారు. గురువారం రావులపాలెం వచ్చిన రామారావును కొత్తపేట నియోజకవర్గ రజక సేవా సంస్థ సభ్యులు కలిసి రాజవరం గ్రామంలో రజకులు ఏర్పాటు చేసుకున్న షెడ్ ను తొలగించిన సంఘటనపై వివరాలు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్రేయపురం మండలం రాజవరంలో గ్రామంలో శ్రీ కనకదుర్గ వాషర్ మెన్ కోపరేటివ్ సొసైటీ(రజక సంఘ సభ్యులు) ఆధ్వర్యంలో సుమారు 20 సంవత్సరాలుగా ఒక షెడ్డును నిర్మించుకుని ప్రతి ఏటా గణపతి నవరాత్రులు నిర్వహిస్తూన్నారని అయితే ఆషెడ్డును గ్రామ సర్పంచ్ ఏవిధమైన సమాచారం ఇవ్వకుండా అన్యాయంగా జెసిబి యంత్రాలతో తొలగించి ధ్వంసం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వగృహంలో ఆయనను కలిసి రాజవరంలో రజకులకు జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలని ఆయన కోరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానంద రావు గ్రామ సర్పంచ్ తో ఫోన్లో మాట్లాడి రజకులకు చెందిన షెడ్డును తొలగించిన సంఘటనపై ఆరా తీశారు వెంటనే రజకులకు చెందిన షెడ్డును యధావిధిగా నిర్మాణం చేపట్టాలని ఆయన సర్పంచ్ కి సూచించారు. షెడ్డు నిర్మాణం వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకుంటానని రజక సంఘం పెద్దలకు ఆయన హామీ ఇచ్చారు. గ్రామాల్లో అన్ని కులాలవారు కలిసిమెలిసి ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈసందర్భంగా రజక సంఘ పెద్దలు ఎమ్మెల్యే సత్యానందరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ రజక సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెరవలి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎరుకొండ గణేష్, ఆత్రేయపురం మండల రజక సంఘం అధ్యక్షుడు మాగాపు విజయ్ కుమార్, రాజవరం రజక సంఘ అధ్యక్షుడు నరమామిడి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మేడపాటి దుర్గాప్రసాద్, కోశాధికారి నరమామిడి శ్రీనివాస్, మేడపాటి దుర్గారావు, నరమామిడి వీరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 7వ తేదీన తలిదండ్రులు ఉపాధ్యాయుల మెగా సమావేశం

### జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

**పాడేరు డిసెంబరు 05 సూర్య న్యూస్:** తలిదండ్రులు ఉపాధ్యాయుల మెగా సమావేశం ఈనెల 7వ తేదీన ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ వెల్లడించారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గురువారం విలేఖరులతో సమావేశమై మాట్లాడారు. జిల్లాలోని 3124 పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పేరెంట్స్ టీచర్ల మీట్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలుపై చర్చించడం జరుగుతుందన్నారు. తలిదండ్రులకు ఇప్పటికే సమాచారం అందించడం జరిగిందన్నారు. తలిదండ్రులు మెగా మీటు హాజరు కావాలని పిలుపు నిచ్చారు. విద్యా వ్యవస్థలో ప్రమాణాలు మెరుగు పరచడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతో పాటు విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. విద్యా భివృద్ధిలో తలిదండ్రుల భాగస్వామ్యం చేయడం జరుగుతోందన్నారు. జిల్లా లో 99 వేల మందికి సెప్టెంబరు, అక్టోబరులో బేస్ లైన్ ఎగ్జామ్ నిర్వహించడం జరిగిందన్నారు. 25 శాతం మంది పిల్లలకు తెలుగు, ఇంగ్లీషు, గణితంలో చదవడం, రాయడం రావడం లేదని గుర్తించామని అన్నారు. ఇటువంటి నేపథ్యంలో బోర్డు నిర్వహించే పరీక్షలలో విఫలమవుతున్నారని అన్నారు. పిల్లలకు 1,63,886 మంది విద్యార్థులను నమోదు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు స్వయంగా ఆహ్వానం పత్రాలను తయారు చేసి తలిదండ్రులకు పంపించడం జరిగిందని



చెప్పారు. పేరెంట్స్ టీచర్ల మీటింగ్లో ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రమాణాలపై తలిదండ్రులకు వివరిస్తారని అన్నారు. అనంతరం తలిదండ్రులకు వివిద రకాల పోటీలు నిర్వహిస్తారన్నారు. జిల్లాలో మార్గదర్శిని కార్యక్రమాన్ని నిర్వహించి వివిద ఉన్నత తరగతులు, ఉద్యోగావకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతోం దన్నారు. విద్యార్థలకు విద్యా ప్రగతి పత్రాలు ప్రోగ్రెస్ కార్డుల స్థానంలో విద్యార్థులకు సమగ్రమైన విద్యా ప్రగతి పత్రాలు (హొలిస్టిక్ కార్డులు) అందిస్తారిని చెప్పారు. ప్రోగ్రెస్ కార్డులో కొన్ని మార్పులను ప్రగతి పత్రాలు రూపొందించారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందిస్తారన్నారు. లోపలి పేజీలలో క్యూ ఆర్ కోడ్ పొందు పరిచారని అన్నారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు గుర్తించడానికి ఉపయోగ పడుతుందన్నారు. విద్యార్థుల బ్లడ్ గ్రూపు, ఎత్తు, బరువును నమోదు చేస్తారన్నారు. పాఠశాలలకు స్టార్ రేటింగ్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి ఆయా పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇస్తారన్నారు. తక్కువ స్టార్ రేటింగ్ సాధించిన పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెడతారని అన్నారు. పాఠశాలల్లో ఉన్న మౌలిక సదుపాయాలకు స్టార్ రేటింగి ఇస్తారని పేర్కొన్నారు. విద్యార్థులకు సంపూర్ణ విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి తగిన చర్యలు తీసుకుంటారన్నారు. పాఠశాలల అభివృద్ధికి తలిదండ్రులు సలహాలు స్వకరించి వాటిని అమలు చేయడానికి ఆదేశాలలు జారీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమం అమలు చేయడానికి మండల ప్రత్యేకాధికారులను నియమిస్తామన్నారు. పిల్లలకు అందిస్తున్న మిడ్ డే మీల్సు తలిదండ్రులకు అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి బ్రహ్మజీ రావు, పి.యం. ఆర్. సి సి.ఎం. జ్ఞాన ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం కన్వీనర్ గా పి.హనుమంతు

### సిపిఎం ఆలూరు నూతన ప్రాంతీయ కమిటీ ఎన్నిక


**కర్నూలు బ్యూరో డిసెంబర్ 05 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం ఆలూరు ప్రాంతీయ కమిటీలో 7మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఎం




జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్. రాధాకృష్ణ,కె. వెంకటేశులు తెలిపారు. గురువారం స్థానిక జ్యోతిబసు భవన్ లో సిపిఎం ఆలూరు ప్రాంతీయ 3వ మహాసభలు రెండవరోజు సీనియర్ నాయకులు కెపి. నారాయణ స్వామి అధ్యక్షతన జరిగిన మహాసభలో 7మందితో కూడిన నూతన ప్రాంతీయ కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కన్వీనర్ గా పి.హనుమంతు,సభ్యులు కెపి. నారాయణ స్వామి,షాకీర్,వెంకటేశులు, కె.క్రిష్ణ,రత్నమ్మ, మైన ను ఎన్నుకోవడం జరింగింది.ఈ సందర్బంగా కన్వీనర్ పి.హనుమంతు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ ప్రజా సమస్యలపై సిపిఎం నిత్యం పోరాటాలతో ముందుండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు.భవిషత్తు కార్యాచరణ లో భాగంగా ఆలూరు ప్రాంత ప్రజల జీవనాడి వేదవతి,నగరడోన రిజర్వాయర్ నిర్మాణం పూర్తి అయ్యేంతవరకు, రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన నష్టపరిహారం, ఆలూరు ప్రాంతంలో సిసి రోడ్లు,డ్రైనేజి, జాతీయ రహదారి నిర్మాణం, ఆలూరు చెరువును సమ్మర్ స్టోరేజ్ నిర్మాణం, తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని మహాసభలో తీర్మాణించడం జరిగింది. పై సమస్యల పరిష్కారానికి సిపిఎం ప్రాంతిక కమిటీ సభ్యులతో ప్రజలను చైతన్యం కలిగించి పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఈశ్వర్ గౌడ్,ఈరన్న,షేకున్ భి,సి. నాగరాజు,హమాలీ నాగరాజు, గోవర్ధన్, సరోజమ్మ,విఠల్, వీరేష్,గోపాల్ పాల్గొన్నారు.

# జి.కొండూరులో వేగవంతంగా టీడీపీ సభ్యత్వ నమోదు

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబరు05 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ పిలుపు మేరకు జి.కొండూరులో శరవేగంగా



తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల సభ్యత్వ నమోద పునరుద్ధరణ కార్యక్రమం జరుగుతోంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ కార్యక్రమంలో జి.కొండూరు గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గురువారం పాల్గొన్నారు. మండల టీడీపీ అధ్యక్షులు పజ్జూరు రవికుమార్ (వెంకయ్య), టీడీపీ నాయకులు బడుగు రమేష్ బేతపూడి చిననరసయ్య చందా చిననాగయ్య మాజీ ఏ.ఎం.సి డైరెక్టర్ బేతపూడి నిర్మల, 4వ వార్డు మెంబర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. వారు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల సభ్యత్వ నమోదు చేశారు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం వలన కలిగే ప్రయోజనాలు వివరించి, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేశారు.

# టిడిపి సభ్యత్వ నమోదుతో కార్యకర్తకు భరోసా : ఎమ్మెల్యే

**దేవనకొండ డిసెంబర్ 05 సూర్య న్యూస్:** సభ్యత్వ నమోదులో ఆలూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని ఎమ్మెల్యే శ్యాంబాబు, వైకుంఠం జ్యోతి



పిలుపునిచ్చారు.టిడిపి కార్యాలయంలో గురువారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యకర్తకు భరోసా అన్నారు. నియోజక వర్గం లోని టిడిపి కుటుంబ సభ్య లందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాల న్నారు. నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులందరూ కలిసి సభ్యత్వ నమోదు ప్రక్రియను విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకుంఠం శివప్రసాద్,వాల్మీకి చైర్మన్ బుజ్జమ్మ, రామచంద్ర నాయుడు, విజయ్,ఉచ్చిరప్ప, కాకర్ల శాంతి , రామారావు, మల్లయ్య, రాజగోపాల్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నప్రసాద వితరణ విభాగ పరిశీలన

**శ్రీశైలం(దేవస్థానం) డిసెంబర్ 5 సూర్య న్యూస్** దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా గురువారం ఎం. శ్రీనివాసరావు అధికార బాధ్యతలను స్వీకరించారు.అనంతరం ఆయన





దేవస్థానం అన్నప్రసాద వితరణ విభాగాన్ని ఆకస్మి కంగా పరిశీలించారు. అన్న ప్రసాదవితరణ మందిరంలోని భోజన శాలలు, పాఠశాల, కూరగాయలు నిల్వచేసే కోల్డ్ స్టోరేజ్ గది, అన్నప్రసాదాల స్టోరు మొదలైనవాటిని పరిశీ లించారు. ఈ సందర్భంగా అన్నప్రసాదాల వితరణలో వండుతున్న రోజువారి వంటవివరాలు మొదలైన వాటిని అడిగితెలుసుకున్నారు. వంటశాలలో ఈ రోజు అన్నప్రసాదవితరణకు వండిన వంటకాలను కూడా పరిశీలించారు. వంటకాలన్నింటిని రుచికరంగా తయారు చేస్తుండాలని పాకశాలసిబ్బందికి సూచించారు. ఈ విషయమై అధికారులు ఎప్పటికప్పుడు తగు పర్యవేక్షణ చేస్తుండాలన్నారు.అదేవిధంగా అన్నప్రసాదాలను స్వీకరించేందుకు వచ్చిన భక్తులతో మర్యాదతతో మెలగాలని అన్నప్రసాద వితరణ సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా వంటశాలను, భోజనశాలను మరియు అన్నదాన ప్రాంగణమంతా కూడా ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుండాలన్నారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ అన్నప్రసాదవితరణలో రోజువారిగా ఉపయోగించే కూరగాయలన్నీ తాజాగా ఉండాలన్నారు.తరువాత ఈఓ అన్నప్రసాదాలను స్వీకరిస్తున్న పలువురు భక్తులతో ముఖాముఖిగా సంభాషించి అన్నప్రసాదవితరణపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భక్తులందరు కూడా దేవస్థానం అందజేస్తున్న అన్నప్రసాదాల పట్ల పూర్తి సంతృప్తివ్యక్తం చేశారు.తరువాత కమాండ్ కంట్రోల్ రూమును పరిశీలించారు. క్షేత్రపరిధిలో వివిధ చోట్ల ఏర్పాటు చేయబడిన సీసీ కెమెరాల వివరాలను ఇంజనీరింగ్ అధికారులు కార్యనిర్వహణాధికారివారికి వివరించారు.

# కాకినాడలో వేగ జ్యువలర్స్ షోరూం ప్రారంభం

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 05 సూర్య న్యూస్ :** నమ్మకం, నాణ్యతలు ఆభరణాలుగా ఎన్నో ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రజల విశ్వాసం చూరగొన్న వేగ జ్యువలర్స్ 4వ షోరూం గురువారం కాకినాడ లోని బాలాజీ చెరువు సమీపంలో ప్రారంభించినది. ఈ సరికొత్త షోరూంను వేగ జ్యువలర్స్ ప్రచారకర్త (బ్రాండ్ అంబాసిడర్) సినీ నటులు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ప్రముఖ సినీతార సంయుక్త మీనన్ కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలకృష్ణ ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు నుంచి ప్రతీ వేడుకకు అమ్మాయికి కొనే బంగారం విలువ ఆమె వయసుతో పాటు పెరుగుతూ వస్తుందని బంగారమంటే ఖర్చు మాత్రమే కాదని అది భవిష్యత్తు తరాలకు సంపదన్నారు. ఇక్కడ ఒక రకం మోడల్ చూపించమంటే వందల రకాలు చూపిస్తున్నారని నటి సంయుక్త మీనన్ సంతోషంగా అన్నారు.ఈ సందర్భంగా షోరూం ప్రారంభోత్సవానికి హాజరైన బాలకృష్ణ సంయుక్త మీనన్లను చూసేందుకు భారీ సంఖ్యలో ప్రేక్షకులు హాజరయ్యారు. సంస్థ యాజమాన్యం వనమా నవీన్, వనమా సుధాకర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తమ వేగ జ్యువలర్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన బంగారు ఆభరణములు అందిస్తూ వారి



విశ్వాసం పొందినట్లు చెప్పారు. నూతన షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా గురువారం నుంచి డిసెంబర్ 12వ తేదీ వరకు ప్రజలకు ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్లు ప్రకటించారు. ప్రతీ ఆభరణం పైన వి ఎ 4.99% నుంచి 11.99% వరకు ఉంటుందని, బి ఐ ఎస్ హాల్ మార్క్ బంగారు ఆభరణాలు, సర్టిఫికేట్ తోటి డైమండ్స్ క్యారట్ ధర రూ.50,999/- మాత్రమేనని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరావు కొండబాబు) పార్టీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు నాయకులు అమన్ జైన్, ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల నిరసన

**జగ్గయ్యపేట డిసెంబర్05 సూర్య న్యూస్** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం కొత్తపల్లి ఉర్దూ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఇజాజ్ అహ్మద్ పై బుధవారం ఆ పాఠశాల 9 వ తరగతి విద్యార్థులు దాడి చేసిన ఘటనలో సదరు ఉపాధ్యాయుడు మృతి చెందాడు.ఈ ఘటన దృష్ట్యా ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం జగ్గయ్యపేట మండల విద్యాశాఖాధికారి కార్యాలయం ముందు జగ్గయ్యపేట ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి ఎంఈఓ కు వినతిపత్రం ఇచ్చారు..ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు నరసింహారావు,కృష్ణయ్య,శ్రీహరి, సుదానంద్ మాట్లాడుతూ తరగతి గదిలో ఉపాధ్యాయ స్వేచ్ఛను హరించే నిబంధనలు సడలించి, ఉపాధ్యాయులకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలని, ప్రభుత్వం పూర్తి భాధ్యత వహించి మృతి చెందిన కుటుంబాన్ని ఆదుకోవాలని,భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నేలవల్లి రమేష్,రాజేంద్ర, నరసింహారావు,వెంకటేశ్వర్లు,ముక్తేశ్వరరావు, రామాంజనేయులు,పల్లవి తదితరులు పాల్గొన్నారు




## ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి...
## ఆలయ అభివృద్ధి పనులు పరిశీలన

**అభివృద్ధి పనులు పై వివరించిన ఆలయ ఈవో భాగవత వెంకటరమణమూర్తి**

**ఆత్రేయపురం డిశంబర్ 05సూర్య న్యూస్ :** ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి అభివృద్ధి పనులను బుధవారం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అధికారులు పరిశీలించారు. ప్రముఖ పుణ్య క్షేత్రం ఎక్కడా లేనటువంటి ఆలయాలు ముందు పురుష రూపం వెనకాల స్త్రీ రూపం కలిగి నిత్యం కాల పాదాల మధ్య నుండి గంగ ప్రవహిస్తూ స్వయంభు వెలసిన ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అభివృద్ధికి అధికారులు శ్రీకారం చుట్టారు. బుధవారం ఆలయ పరిసరాలు ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి ఆలయ అభివృద్ధి పనుల శ్రావణ నక్షత్ర మాస కల్యాణం, మాసకళ్యాణ భవనము, భక్తుల విశ్రాంతి గదులు నిర్మించడానికి ఆలయ మాస్టర్ ప్లాన్ నిమిత్తం ఎస్టేమెంట్స్ వేయుటకు పరిశీలిస్తున్న అధికారులకు ఈవో అభివృద్ధి పనుల గురించి వివరించారు.అలాగే గ్రామ పెద్దలు కూడా ఆలయ సమస్యలపై వారికి వివరించారు.






## పార్టీ శ్రేయస్సు కొరకు నిరంతరం అలుపెరగని
## కృషి చేసిన వ్యక్తి పఠాన్ రసూల్

**నేడు మండలంలో జనసేన అధ్యక్షుడుగా మంచి పేరు తెచ్చుకున్న వైనం**

**భవిష్యత్తులో కూటమి తరపున ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్న మండల ప్రజలు**

**వరికుంటపాడు డిసెంబర్ 05 సూర్య న్యూస్ :** వరికుంటపాడు మండలం లోని జడదేవి గ్రామములో ఒక సామాన్య యువకుడు,సౌమ్యుడు,ఉన్నత చదువు చదివినవాడు. కానీ ఉద్యోగం రాలేదని నిరుత్సాహం పడకుండా, అభిమానం అనే నాలుగు అక్షరాలను తీసుకొని, తన అభిమాన నటుడు పార్టీ పెడితే అప్పటి నుండి గుండెల్లో పెట్టుకొని 2017 నుండి తన నాయకుడి భావాలను, తన భావాలుగా భావించి నియోజకవర్గ నలుమూలలు తిరుగుతూ, 2019 ఎన్నికలలోనే నియోజకవర్గములో జనసేన తరపున తిరిగి యువతకి దగ్గరయ్యాడు. ఆ తరువాత జనసేన పాలనలో ఆ సామాన్య యువకుడికి మండల అధ్యక్ష పదవి లభించడం, ఇచ్చిన పదవికి హుందాగా వ్యవహరిస్తూ, మండలములో పార్టీ సభ్యత్వాల నుండి పార్టీ కార్యక్రమాల దాకా తూచా తప్పకుండా చేస్తూ, మండల వివిధ పార్టీ నాయకులు సైతం ఆశ్చర్యపడేలా, జనసేన పార్టీకోసం కష్టపడుతూ, అదే పార్టీలో పెద్దల మన్ననలు పొందుతూ, 2024 ఎన్నికలకు కూటమిలో భాగంగా అనేక కార్యక్రమాలలో పాల్గొంటూ, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని అరెస్ట్ చేసిన పరిస్థితులలో కూడా టీడీపీ నాయకులతో పాటు జనసేన మండల నాయకుడిని సైతం హౌస్ అరెస్ట్ చేయటం, అనేక కార్యక్రమాల్లో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బొల్లినేని మరియు టీడీపీ మండల అధ్యక్షుడు మధు గారితో అనేక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని, కూటమి నాయకుల మనసును కూడా గెలుచుకున్నారు. నియోజకవర్గ కూటమి టికెట్ కాకర్ల సురేష్ గారికి అనౌన్స్ చేయడం మొదలుకొని, జనసేన జెండా పట్టుకొని మండలంలో పవన్ కళ్యాణ్ గారి భావాలను మదిలో ఉంచుకొని, కాకర్ల సురేష్ గారిని గెలిపించాలని, అలుపెరుగని ప్రచారం చేయడం జరిగింది. ఇలా మండలములో ప్రచారాలలో కలివిడిగా తిరిగి,మండుటెండలను సైతం లెక్కచేయకుండా, తన పార్టీ యువతను పలుగ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గారి కుటుంబ సభ్యులతో కలసి ప్రచారంలో కష్టపడి కూటమి నాయకుల దగ్గర కూడా మంచి పేరు తెచ్చుకున్నారు. నేడు మండలంలో జనసేన నాయకుడిగా మంచి పేరు తెచ్చుకున్న రసూల్ పఠాన్ కి భవిష్యత్ లో కూటమి తరపున అనేక మంచి పదవులు దక్కాలని పలువురు కోరుకుంటున్నారు.



## ఎస్సీ ఎస్టీ కేసులో నిందితులను
## అరెస్టు చేయాలి

**ఎమ్మార్పీఎస్ పత్తికొండ డివిజన్ అధ్యక్షులు గూల్యం యల్లప్ప మాదిగ**

**ఆలూరు డిసెంబర్ 05 సూర్య న్యూస్ :** హలహర్వి మండలం గూల్యం గ్రామంలో దళిత యువకుడు ఉమేష్ పై దాడి చేసిన ఘటనలో నిందితులను అరెస్టు చేయడంలో పోలిసులు ఎందుకు జాప్యం జరుగుతోందో అర్థం కావడం లేదని పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ ఆలూరు తాలుకా అధ్యక్షులు కత్తి రామాంజనేయులు మాదిగ మండిపడ్డారు ఎస్సీ ఎస్టీ కేసులను నీరుగార్చేందుకు కౌంటర్ కేసు నమోదు చేసి దాడి చేసిన నిందితులను అరెస్టు చేయడంలో పోలిసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దాడికి గురైనా దళిత యువకుడు ఉమేష్ కు అండగా నిలవాల్సిన చట్టమే వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు అనుమానం కలుగుతుందని ఇప్పటికైనా పోలిసు అధికారులు స్పందించి దాడి చేసిన ఘటనలో నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కోరారు మళ్లీ ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అరెస్టు జరగని పక్షంలో ఈ విషయాన్ని జాతీయ ఎస్సీ, ఎస్టీ కమ్మిషన్ రాష్ట్ర హెూంమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.



## రెవిన్యూ శాఖ ప్రతిష్ట పెంచే విధంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి

**కృష్ణా బ్యూరో /మచిలీపట్నం డిసెంబర్ 05 సూర్య న్యూస్ :** జిల్లాలో రెవెన్యూ శాఖ ప్రతిష్ట పెంచే విధంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. భూ వివాదాలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే రెవెన్యూ సదస్సుల లక్ష్యమని అన్నారు. జిల్లా కలెక్టర్ గురువారం ఆర్డీవోలు తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంఈఓ లు, వీఆర్వోలతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో రెవెన్యూ సదస్సులు, మెగా పేరెంట్స్ డే కార్యక్రమాల నిర్వహణపై మార్గ నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు ప్రణాళికాబద్ధంగా నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లో భూ సమస్యలకు సంబంధించి ఎక్కువగా అర్జీలు వచ్చే అవకాశం ఉన్నందున హెల్ప్ డెస్క్ మాదిరిగా అర్జీల స్వీకరణకు తగిన ఏర్పాట్లు చేయాలని, ఫిజికల్గా రసీదు ఇవ్వాలన్నారు. జిల్లాలో అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే నిర్వహించుటకు ఎంఈఓలు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు కలిసి ప్లాన్ చేయాలన్నారు. సింగిల్ టీచర్స్ పాఠశాలలకు తగిన సహకారం అందించాలన్నారు.ప్రతి విద్యార్థికి హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్ అందించాలన్నారు. తల్లిదండ్రులకు వారి పిల్లల చదువు పరిస్థితి వివరించాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన బ్యాక్ డ్రాప్ మాత్రమే వినియోగించాలని, ఎవరి ఫొటోస్ ఉండరాదని సూచించారు, ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, కార్యక్రమం సాఫీగా జరిగేలా చూడాలన్నారు. ఆ గ్రామం యొక్క మ్యాప్ డిస్ప్లే చేయాలని, నిర్దేశిత ఫారాలలో రోజువారి నివేదికలు సమర్పించాలన్నారు.డి ఆర్ వో కె చంద్రశేఖర రావు వీడియో



కాన్ఫరెన్స్లో రెవెన్యూ సదస్సులు నిర్వహణపై మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు నిర్వహణ సంబంధిత ప్రొఫార్మాలు అన్నీ సిద్ధం చేసుకోవాలన్నారు. రెండు రోజుల ముందుగానే గ్రామాల్లో టామ్ టామ్ ద్వారా, లోకల్ మీడియాలో ప్రచారం నిర్వహించాలన్నారు. ఆ గ్రామానికి సంబంధించి ఎన్ని అర్జీలు వస్తాయో తగిన సంఖ్యలో దరఖాస్తులు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. సర్వీసెస్ లేదా గ్రీవెన్స్ పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సదస్సులు నిర్వహణ సందర్భంగా గ్రామ సభ వద్ద గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది కౌంటర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రీవెన్స్ పిజిఆర్ఎస్ పోర్టల్ లో రెవెన్యూ సదస్సుల మెనూలో నమోదు చేయాలన్నారు. గ్రామసభల వద్ద తాగునీరు, టెంట్స్ వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. వీఆర్వోలను ఎడ్యుకేట్ చేయాలన్నారు. వాటర్ టాక్స్ డిమాండ్ రిజిస్టర్, లేటెస్ట్ అడంగల్, కూడా సంబంధిత రికార్డులు సిద్ధంగా ఉంచాలన్నారు. రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ముగిసినప్పటికీ ఇందులో వచ్చిన అర్జీలు పరిష్కారం అయ్యేదాకా ఫాలో అప్ చేయాలన్నారు. ట్రూ స్పిరిట్ తో కార్యక్రమాలు జరిగేలా నిర్వహించాలన్నారు. జిల్లాలో 497 పంచాయతీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. పెద్ద పంచాయతీలలో రెండవ రోజు కూడా నిర్వహించవచ్చు అన్నారు. సదస్సులలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, తొలిరోజు వారిచే ప్రారంభింప చేయాలని, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గుడివాడ డివిజన్ గుడ్లవల్లేరు మండలం చంద్రాల గ్రామంలో రెవెన్యూ సదస్సు ప్రారంభిస్తారని డిఆర్ఓ తెలిపారు. రెవెన్యూ సదస్సుల గురించి లోకల్ మీడియాలో వైడ్ పబ్లిసిటీ ఇవ్వడంతో పాటు పరిష్కరించిన వాటికి సంబంధించిన విజయ గాధలు మీడియాకు పంపాలన్నారు. అందుకు సంబంధించిన రోజువారి ప్రెస్ క్లిప్పింగ్స్, సదస్సులు నిర్వహణ ఫోటోలు పీజిఆర్ఎస్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. రెగ్యులర్గా సచివాలయాల ద్వారా అందించే పౌర సేవలకు నిర్దేశించిన రుసుము ఉంటుందని, కానీ రెవెన్యూ సదస్సులలో ఈ రుసుమునకు మినహాయింపు ఇచ్చారని, ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా నిర్వహించాలని అన్నారు.

### సీసీ కెమెరాలను సీక్రెట్ కెమెరాలంటు
## ఎలా రాస్తారు ?

**ప్రైవేటు స్కూల్ టీచర్ కన్నీటి పర్యంతం**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో డిసెంబర్ 05 సూర్య న్యూస్** ప్రభుత్వ కొలువులు రాని నేపథ్యంలో ప్రైవేటు పాఠశాలల్లో తమ జీవన భృతి కోసం, గౌరవ ప్రదమైన టీచరు వృత్తిని నిర్వహించుకుంటున్నామని, గత 10ఏళ్ళుగా తాను పనిచేస్తున్న పాఠశాల బిల్డింగ్ బ్లాక్స్ పబ్లిక్ స్కూల్ పై ఓ పత్రికలో వచ్చిన వార్త ఎంతో వేదనకు గురి చేసిందని కన్నీటి పర్యంతమయ్యారు. ఇందిర మాట్లాడుతు గత పది సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేస్తున్నానని తనకు అన్నం పెట్టిన పాఠశాలపై ఓ పత్రిక చెడు ప్రచారం చేస్తూ తప్పుడు వార్తలు రాయటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. మేనేజ్మెంట్, ఉద్యోగస్తులం అందరూ ఒక కుటుంబ సభ్యులుగా ఉంటామని, సమస్య వస్తే మేనేజ్మెంట్ పరిష్కరిస్తారు తప్ప తమను ఇబ్బందుల పాలు ఏనాడు చేయలేదని తెలిపారు. ఇబ్బందులు పడ్డ వాళ్ళు ఉంటే ఉద్యోగం మానేసి బయటికి వెళ్లిపోయిన తర్వాత అయినా ఫిర్యాదు చేసే వాళ్ళు కదా అని ప్రశ్నించారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేయడం వల్ల మా కుటుంబ సభ్యులు మనోభావాలు దెబ్బతింటున్నాయని, ఇలాంటి స్కూలు అని తప్పుడు ప్రచారం చేస్తే మా ఉద్యోగాల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఇలాంటి తప్పుడు వార్తలు రాయొద్దని, తప్పుడు ప్రచారం చేయొద్దని దండం పెట్టి చెబుతున్నామని, పాఠశాలలో ఎలాంటి సీక్రెట్ కెమెరాలు లేవని డ్రెస్సింగ్ రూమ్ అసలే లేదని, క్లాస్ రూమ్ లో విద్యార్థుల బోధనను పరిశీలించడానికి మాత్రమే సీసీ కెమెరాలు ఉన్నాయని, మేము పాఠశాలకు రెడీ అయి వస్తాము తప్ప పాఠశాలకు వచ్చి రెడీ కావడం ఉండదని వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రూంలో మాత్రమే అటాచ్డ్ బాత్రూమ్ ఉంటుంది ఆ గదిలోకి తాము ఎవరూ వెళ్ళమని, థర్డ్ ఫ్లోర్ లో టాయిలెట్ ఫెసిలిటీ, వాష్ రూమ్స్ ఉంటాయని, కానీ అక్కడ ఎటువంటి సీసీ కెమెరాలు ఉండవని, అసలు వాటిని కూడా మేము ఉపయోగించుకోమని తెలిపారు. మా మేనేజ్మెంట్ అలాంటి వారు కాదని తెలిపారు. భవిష్యత్తులో మా పాఠశాల గురించి తప్పుడుగా వార్తలు రాయొద్దని ఆవేదన పూరితంగా హితవు పలికారు.

## గుర్తుతెలియని మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య



**గోరంట్ల డిసెంబర్ 05 సూర్య న్యూస్ :** గోరంట్ల బస్టాండ్ నుండి పులేరు కు రహదారిలో (మార్కెట్ రోడ్డు) ఒక నెట్ సెంటర్ వద్ద గుర్తుతెలియని మహిళ ( 60 )మెట్లకు అమర్చిన ఇనుప పైపులకు చీరలతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తెల్లవారుజామున పాదయారులు చూసి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. తీరా చూస్తే... ఆమె మృతురాలి వివరాలు ఎవరికి తెలియనట్లు సమాచారం... మృతురాలు వివరాలైతే తెలియ రాలేదు.. మృతురాలు వివరాలు తెలిస్తే స్థానిక సీఐ కు తెలపాలని సోషయల్ మీడియా ద్వారా తెలిపారు. ఎవరికైనా ఈమె వివరాలు తెలిసి నట్లయితే గోరంట్ల సీఐ o91 94409 01876నంబర్కు తెలియజేయాలని పోలీసు వారు తెలిపారు.

## రేకుల షెడ్డు కింద విద్యా బోధన

**దుత్తలూరు డిసెంబర్ 05 సూర్య న్యూస్ :** దుత్తలూరుమండలం బోడవారిపల్లి ఎస్సీ కాలనీ పరిధిలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల శిధిలావస్థకు చేరినటువంటి నేపథ్యంలో విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. అసలే పాత బిల్డింగ్ కావడంతో పైగా స్కూల్ యొక్క స్లాబ్ పెచ్చులు ఊడి పడటంతో పాటు, తరగతి గదులన్నీ ఇటీవల కురిసిన వర్షపు నీటితో మునిగిపోయాయి. అందువల్ల విద్యార్థులకు తరగతి గదులలో చదువుకొనుటకు కూడా చాలా ఇబ్బందికరంగా ఉండడంతో ఆరుబయట రేకుల షెడ్డులో విద్యాబోధన నేర్చుకుంటున్నారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న తహశీల్దార్ వై నాగరాజు గురువారం పాఠశాల వద్దకు వెళ్ళి పాఠశాల గదులన్ని పరిశీలించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపట్టి వెంటనే స్కూల్ మరమ్మత్తులు చేయాలని ఎస్సీ కాలనీ ప్రజలు మరియు విద్యార్థులు తల్లి తండ్రులు కోరుకుంటున్నారు.



## పుట్టినరోజు సందర్భంగా అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి డిసెంబర్ 05సూర్య న్యూస్** మండలంలోని కమలపాడు రోడ్డు, గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో కడ్డీల నాగేంద్ర, భార్య నాగవేణి వారి మనవరాలు మహిత శ్రీ 1వ పుట్టినరోజు శుభ సందర్భంగా ఆశ్రమంలో వారికి అన్నదానం చేశారు. పాప అమ్మ పూజిత, నాన్న ముత్యాలు తమ కుమార్తె పుట్టినరోజును ఆశ్రమంలో జరిపించాలని అలాగే భోజనాలు సిద్ధపరచాలని ఆశపడ్డారు. ఆశపడిన వెంటనే కుటుంబంతో కలిసి అగాపే ఆశ్రమానికి విచ్చేసి ఆశ్రమంలో ఉంటున్న వారందరికీ కూడా అన్నదాన చేశారు.బాబాయిలు అశోక్, అఖిల్, అన్నయ్య మనోజ్ ,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు. ఇందునిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా ఆ చిన్న బిడ్డకి శుభాకాంక్షలు, తెలియజేసి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.





## పండుగ వాతావరణంలో డిసెంబర్ 7న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్

**జిల్లాలో 2604 పాఠశాలలలో పేరెంట్ -టీచర్ మీటింగ్**

**అన్ని ఏర్పాట్లు పూర్తి..బడి పిల్లల తల్లిదండ్రులందరూ.. తప్పనిసరిగా హాజరుకావాలి...జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ పిలుపు**

**నెల్లూరు డిశంబర్ 05 సూర్య న్యూస్ :** తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంనకు జిల్లా లోని బడి పిల్లల తల్లిదండ్రులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ పిలుపునిచ్చారు.డిసెంబర్ 7 న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరగనున్న సందర్భంగా గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ శనివారం జిల్లాలోని 2604 పాఠశాలల్లోజరగబోవు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం,నాణ్యతతో కూడిన చదువుల కోసం ఈ సమావేశాలు ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. అభ్యాసన వ్యవస్థలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు ముఖ్యమైన భాగమని, పిల్లలకు గల బలాలు, బలహీనతలపై చర్చించుకోవడానికి, తద్వారా వారి ఎదుగుదలకు ఉపయోగ పడుతాయన్నారు. అంతేకాకుండా పాఠశాలల అవసరాలను తల్లిదండ్రుల కోణంలో గుర్తించటానికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని జనాభాలో దాదాపు ఐదవ వంతు మంది హాజరయ్యే ఈ సమావేశాలకు అందుకు తగ్గట్టుగా అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు వివిధ పాఠశాలలకు హాజరవుతారన్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఒక షెడ్యూల్ ప్రకారం వివిధ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఇందుకోసం ఇప్పటికే అన్ని పాఠశాలల్లో వివిధ కమిటీలను నియమించామన్నారు. ప్రతి విద్యార్థి తన స్వదస్తూరితో వారి తల్లిదండ్రులను ఆహ్వానిస్తూ వినూత్నంగా ఆహ్వాన పత్రికలు తయారుచేసి



అందజేశారన్నారు. అలాగే ఉపాధ్యాయులు ఎస్ఎంఎస్ లు, మొబైల్ ద్వారా ఆయా తల్లిదండ్రులను హాజరు కావలసిందిగా ఆహ్వానించారన్నారు. జిల్లాలోని ప్రతి పాఠశాలకు జిల్లాస్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులు హాజరవుతారన్నారు. అలాగే తల్లులకు ముగ్గుల పోటీలు, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహిస్తామన్నారు. పిల్లలకు పెర్ఫార్మెన్స్ కార్డ్స్ అందజేస్తామన్నారు. అదేవిధంగా గుర్తించిన 42 పాఠశాలల్లో ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించి హెల్త్ కార్డ్స్ అందజేస్తామన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు పూర్తయినందున వారి ఆధ్వర్యంలోనే చర్చలు, సమావేశాలు నిర్వహిస్తామన్నారు. పిల్లల భవిష్యత్తు, పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా జరుగుతున్న ఈ సమావేశాలకు తల్లిదండ్రులు తప్పనిసరిగా రావాలని ,మీ పిల్లల కోసం ఒకరోజు కేటాయించాలని కోరారు. ప్రతిరోజు పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనాన్ని ఆరోజు వారి తల్లిదండ్రులు కూడా అందిస్తామని, అందరితో సహపంక్తి భోజనాలతో సమావేశాలు ముగుస్తాయన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున నిర్వహించే ఈ సమావేశాలకు ప్రత్యేకంగా కలెక్టరేట్లో వివిధ శాఖల సిబ్బందితో ఆరోజు ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు పనిచేసే విధంగా ప్రత్యేక కంట్రోల్ రూమ్ సైతం ఏర్పాటు చేసామన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం 48 లక్షలు కేటాయించామన్నారు.ప్రతి మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించామన్నారు.

**రాబోయే రెండు రోజులు ప్రజలెవరూ పెన్నా నదిలోకి వెళ్ళవద్దు..** సోమశిల ప్రాజెక్టు నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని, ప్రస్తుతానికి ఎటువంటి ప్రమాదం లేదన్నారు. అయితే పెన్నా నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాబోయే 48 గంటల వరకు పెన్నా పరిసర ప్రాంతాల ప్రజలు నదిలోకి దిగవద్దని సూచించారు. జిల్లాలో వర్షాలు తగ్గుముఖం పెట్టాయని, పైనుండి వచ్చే ఇన్ఫ్లో లపై ఆధారపడి నీటి విడుదల ఉంటుందన్నారు. ఇటీవలి వర్షాలకు జిల్లాలో సుమారుగా రెండు వేల ఎకరాల్లో నీళ్లు నిలిచాయని వాటిని తొలగించే కార్యక్రమం చేపట్టామన్నారు.నీరు పోయిన తరువాత నష్టం అంచనాలు తెలుస్తాయన్నారు.నార్లు పోసి నష్టపోతే విత్తనాలు ఇస్తామన్నారు. ఈ పాత్రికేయ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ఆర్. బాలాజీ రావు పాల్గొన్నారు.